

అనుదినం జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రిభువనగిరి

1

మంగళవారం 25 ఏప్రిల్ 2023

ఉష్ణోగ్రతలు

	గరిష్ఠ	కనిష్ఠ
నల్లగొండ	37.0	22.0
సూర్యాపేట	35.5	29.9
యాదాద్రిభువనగిరి	40.0	27.0

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే గొంగిడి సునీత

నవతెలంగాణ -యాదగిరిగుట్ట రూరల్



యాదగిరిగుట్ట మండలంలో మైలారిగూడెంలో సోమావారం పీఏసీఎస్ ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రభుత్వ విప్, ఆలేరు శాసన సభ్యులు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కాదూరి రజిత శ్రీశైలం, పీఏసీఎస్ చైర్మెన్ ఇమ్మడి రాంరెడ్డి, జెడ్పీటీసీ అనురాధ, బూడిద ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

నేటి నుండి ఆర్టిజన్.. సమ్మె సైరన్

- ప్రభుత్వ కార్యాలయాల్లో నోటీసుల అందజేత
- విద్యుత్ సేవలపై వినియోగదారుల్లో ఆందోళన
- విధులు బహిష్కరించనున్న 575 మంది కార్మికులు



విద్యుత్ శాఖలో పనిచేస్తున్న ఆర్టిజన్ కార్మికుల సమ్మె సైరన్ నేటి నుండి మోగనుంది. దశాబ్దాలుగా విధులు నిర్వహిస్తున్న కార్మికులకు, వయసు పైనబడుతున్నా ఉద్యోగాలు రెగ్యులరైజ్ కావడం లేదు. కాంట్రాక్టు పద్ధతిన పని చేస్తున్న వారిని క్రమబద్ధీకరిస్తామని సీఎం కేసీఆర్ గతంలో ప్రకటించారు. ఏండ్లు దాటినా హామీ నెరవేరలేదు. ఆర్టిజన్లను శాశ్వత ఉద్యోగులుగా పరిగణనలోకి తీసుకోకపోవడంతో ఈ నెల 25వ తేదీ నుంచి సమ్మె చేసేందుకు సిద్ధమయ్యారు.

నవతెలంగాణ-నల్లగొండ

జిల్లాలోని 8 మున్సిపాలిటీలు, 32 మండలాలకు విద్యుత్ సరఫరా చేయడంలో ఆర్టిజన్ కార్మికులు 575 మంది కీలకంగా పనిచేస్తున్నారు. వినియోగదారుల ఇండ్ల వద్దకు వెళ్లి మీటర్ల బిల్లులు అందించడం, బకాయిలు వసూలు చేయడంతో పాటు ట్రాన్స్‌ఫార్మర్ల నిర్వహణ, సబ్ స్టేషన్లలో విద్యుత్ సరఫరాను పర్యవేక్షించే బాధ్యతలను చూసుకుంటున్నారు. విద్యుత్‌శాఖ రెగ్యులర్ ఉద్యోగులకు ఒక నిబంధనలు, ఆర్టిజన్ కార్మికులకు మరో నిబంధనలు అమలవుతున్నాయి. పగలురాత్రి తేడా లేకుండా ఆర్టిజన్ సిబ్బందితో వెట్టిచాకిరీ చేయిస్తున్నారనే ఆరోపణలున్నాయి. తమను రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ వీరు గతంలోనే పలుమార్లు ఆందోళన కార్యక్రమాలు నిర్వహించారు. దీనిపై స్పందించిన సీఎం కేసీఆర్ ఆర్టిజన్లను పర్మినెంట్ చేస్తామని నాలుగేళ్ల క్రితం అసెంబ్లీలో ప్రకటించారు. దీంతో సంబరపడ్డ కార్మికులు ముఖ్యమంత్రి చిత్రపటాలకు పాలాభిషేకాలు చేశారు. కానీ వీరి ఆనందం కార్యరూపం దాల్చలేదు. కాలం కరిగిపోతున్నా వేతనాలు పెరగలేదు. సీనియర్ కార్మికులకు సైతం నెలకు రూ.25 వేలలోపు జీతమే అందుతోంది. దీనికి తోడు పీఆర్సీ, డీఏ, టీఏ, సెలవులు వంటి కార్మిక హక్కులేవీ వీరికి దక్కడం లేదు. పెరిగిన నిత్యావసర సరుకుల ధరలకు అనుగుణంగా జీతాలు పెంచాలని, ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

జిల్లావ్యాప్తంగా 575 మంది కార్మికులు...

జిల్లావ్యాప్తంగా575 మంది ఆర్టిజన్ కార్మికులు విధులు నిర్వహిస్తున్నారు. తమ డిమాండ్ల సాధన కోసం సమ్మెకు సిద్ధమయ్యారు. ప్రధానంగా 15 డిమాండ్లతో ఆందోళన బాట పట్టనున్నారు. ఈ మేరకు ప్రభుత్వానికి సమ్మె నోటీసు అందజేశారు. ఎక్సిస్టింగ్ సర్వీస్ రూల్స్ అమలు చేస్తూ, విద్యార్హత ఆధారంగా కన్వర్షన్ ఇవ్వాలని, నూతనంగా నియామకమైన వారికి 35 శాతం పీఆర్సీ అమలు చేయాలని, జెన్‌కో, ట్రాన్స్‌కో, ఎస్పీడీసీఎల్, ఎన్‌పీడీసీఎల్ ఐడీ కార్డులు కలిగిన వారందరినీ ఆర్టిజన్లుగా గుర్తించాలని కోరుతున్నారు. ఇప్పటికే ఖాళీ పోస్టులతో సతమతమవుతున్న విద్యుత్ శాఖలో సమ్మె మొదలైతే వినియోగదారులకు ఇబ్బందులు తప్పవనే వాదనలు వినిపిస్తున్నాయి.

సమ్మె నేరం...

నిరసన బాట పడుతామంటున్న ఆర్టిజన్ కార్మికులకు అడుగడుగునా అవాంతరాలు ఎదురవుతున్నాయి. కార్మికులు సమ్మె చేయకుండా విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు చర్యలు ప్రారంభించారు. మరోవైపు ఎస్మా 1971 యాక్ట్ ప్రకారం విద్యుత్ శాఖ అత్యవసర సేవల విభాగం కిందకు వస్తుందని, ఏ ఉద్యోగి సమ్మెకు దిగినా చట్టరీత్యా నేరమని విద్యుత్ సంస్థలు, అధికారులు చెబుతున్నారు. ఇదిలా ఉండగా ఆర్టిజన్ల సమ్మెకు ప్రభుత్వం అనుమతి ఇస్తుందా..? లేదా వేచి చూడాలి. ఈ కార్మికుల సమ్మెకు 1104 యూనియన్ దూరంగా ఉంటున్నట్లు సమాచారం.

ముందస్తు అరెస్టులు...

ఆర్టిజన్ కార్మికులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 25 నుంచి తలపెట్టిన కార్మికుల సమ్మెను ప్రభుత్వం భగ్నం చేసేందుకు పోలీసులచే కార్మికులను బలవంతపు అరెస్టు చేస్తున్నట్లు సమాచారం.



వీఓఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ

తెలంగాణ రాష్ట్రంలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థలు పనిచేస్తున్న ఐకేపీ వీఓఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని, కనీస వేతనం 26,000 ఇవ్వాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఐకేపీ వీఓఏల రాష్ట్ర వ్యాప్త నిరవధిక సమ్మె ఎనిమిది వ రోజుకు చేరిన సందర్భంగా సోమవారం తిప్పర్తి మండల కేంద్రంలో జరుగుతున్న సమ్మె శిబిరాన్ని సందర్శించి సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థలో సుమారు 18,000 మంది వీఓఏలుగా గ్రామ సంఘాలకు సహాయకులుగా 19 సంవత్సరాల నుండి అనేక కష్టనష్టాలకోర్చి రూ.3,900 వేతనంతో చేస్తున్నారని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాల మీద ఆశతో వేతనాలు పెరుగుతాయని, పర్మినెంట్ అవుతాయని 9 సంవత్సరాలుగా కళ్ళు కాయలు కాసేల ఎదురు చూశారని చెప్పారు. వీఓఏ లను సర్ఫు ఉద్యోగులుగా గుర్తించాలని ఉద్యోగ భద్రత కల్పించాలని 10 లక్షల ఆరోగ్య భీమా ప్రమాద బీమా సౌకర్యం, ఐడీ కార్డులు ఇవ్వాలని, సీసీలుగా ప్రమోట్ చేయాలని డిమాండ్ చేశారు. వీఓఏల సమస్యలు పరిష్కారం కాకపోతే సమ్మె ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం వీఓఏలు సమ్మె శిబిరంలో వంటి కాలు మీద నిలబడి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి మన్నెం బిక్షం, సీఐటీయూ మండల కన్వీనర్ భీమగాని గణేష్, మండల నాయకులు చెనగోని వెంకన్న, మంత్రల మంగమ్మ, కోటిరెడ్డి, లెంకల వసంత, అవుట సైదులు, సువర్ణ, రుమాణ సామ్రాజ్యం, పర్షరాం, జానకమ్మ, రాణి, పుష్ప, లక్ష్మి అనిత, నాగమ్మ, హేమలత, విజయ, సంధ్య, రేణుక, అన్నపూర్ణ, తదితరులు పాల్గొన్నారు.

ప్రతిగింజనూ కొనుగోలు చేస్తాం

- జాయింట్ కలెక్టర్ మోహన్‌రావు

నవతెలంగాణ-కోదాడరూరల్



రైతులు పండించిన చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని,రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జాయింట్‌కలెక్టర్ మోహన్‌రావు అన్నారు. సోమవారం పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఎమ్మెల్యే బొల్లంమల్లయ్యయాదవ్ చొరవతో నియోజకవర్గంలోని పీఏసీఎస్ చైర్మెన్లతో కలిసి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాలు వస్తున్నందున టార్పాలిన్ పట్టాలను అందుబాటులో ఉంచుకొని రైతులను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలన్నారు. కాంటాలు వేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలన్నారు. రైతులెవరు ఆందోళన చెందకుండా ప్రభుత్వం పూర్తిగా ధాన్యం కొనుగోలు చేస్తుందని చైర్మెన్లు గ్రామాల్లో రైతులకు అవగాహన కల్పించాలన్నారు.ధాన్యం కొనుగోలులో ఎదురవుతున్న సవాళ్లను, చైర్మెన్లు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా చైర్మెన్లు పలు సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లగా జాయింట్ కలెక్టర్ సానుకూలంగా స్పందించారు.ఈ సమావేశంలో ఆర్డీఓ ఎల్.కిషోర్‌కుమార్, తహసీల్దార్ శ్రీనివాస్‌శర్మ డీసీఓ శ్రీధర్, సివిల్ సప్లై డీఎం రాంపతి, అసిస్టెంట్ రిజిస్టార్ ఇందిర, పీఏసీఎస్ చైర్మెన్లు ఆవుల రామారావు, నంబూరి సూర్యం,ముత్తవరపు రమేష్, మల్లెల పుల్లయ్య, పుట్టా రమేష్, కొండపల్లి వెంకటరెడ్డి, ముప్పని శ్రీధర్‌రెడ్డి, గింజుపల్లి రమేష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్ల మరమ్మతుల పనులకు శంకుస్థాపన

- నాణ్యతతో పనులు త్వరితగతంగా పూర్తి చేయాలి
- ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నవతెలంగాణ- రామన్నపేట



4.15 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న మండల కేంద్రం నుండి అమ్మనబోలు వరకు, లక్ష్మ పురం గ్రామం వరకు రోడ్డు, చిట్యాల - భువనగిరి నుండి జైకేసారం వయా సిరిపురం రోడ్డు మరమ్మతులకు సోమవారంస్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య శంకుస్థాన చేశారు. నాణ్యతను ఎట్టి పరిస్థితులలో విస్మరించకుండా రోడ్ల మరమ్మతు పనులను వేగంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పున్న లక్ష్మీ జగన్మోహన్, ఎంపీపీ జ్యోతి, పిఏసిఎస్ చైర్మన్ నంద్యాల భిక్షం రెడ్డి, వైస్ ఎంపీపీ నాగేటి ఉపేందర్, మార్కెట్ వైస్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాస్, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మందడి ఉదయ్ రెడ్డి, టిఆర్ఎస్ మండల కార్యదర్శి పోషబోయిన మల్లేశం, సర్పంచులు ఎడ్ల మహేందర్ రెడ్డి, గుత్త అప్పం లక్ష్మీనర్సు, రేఖ యాదయ్య ఉప్పు ప్రకాష్, పిట కృష్ణారెడ్డి, మెట్టు మహేందర్ రెడ్డి, ముత్యాల సుజాత, ఎంపీటీసీలు తిమ్మాపురం మహేందర్ రెడ్డి, వేమవరం సుధీర్ బాబు, గోరిగే నరసింహ, బడుగు రమేష్, ఎండి ఆమీర్, నాయకులు అంతటి రమేష్, నీల దయాకర్, బొక్క పురుషోత్తం రెడ్డి, బందెల రాములు, బత్తుల శంకరయ్య, పున్న వెంకటేష్, బత్తుల వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

- 29న చలో హైదరాబాద్

నవతెలంగాణ-నల్లగొండ రూరల్



సంఘటిత, అసంఘటిత రంగాలలో ఎగుమతి దిగుమతి పనులు నిర్వహిస్తున్న హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, ఈనెల 29న హైదరాబాద్ లేబర్ కమిషనర్ కార్యాలయం ముందు జరుగు ధర్నాను జయప్రదం చేయాలని తెలంగాణ ఆల్ హమాలి వర్కర్స్ ఫెడరేషన్ (సీఐటీయూ) జిల్లా ప్రధాన కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య పిలుపునిచ్చారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఎస్ఎల్బీసీలో ధాన్యం కొనుగోలు కేంద్రంలో పనిచేస్తున్న మార్కెట్ హమాలీలను కలిసి లేబర్ కమిషనర్ కార్యాలయం ముందు ధర్నా జయప్రదం చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసంఘటిత రంగం బజారు, గ్రామీణ హమాలీ, ప్రయివేట్ గోదాములు, కూరగాయల మార్కెట్‌లలో ఎగుమతి దిగుమతులు పనులు నిర్వహిస్తున్న హమాలీలకు పీఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా, పెన్షన్ సౌకర్యం కల్పిస్తూ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. 55 సంవత్సరాలు నిండిన హమాలీలందరికీ నెలకు 6 వేల రూపాయల పెన్షన్ ఇవ్వాలని అన్నారు .ప్రభుత్వ రంగ సంస్థలు వ్యవసాయ మార్కెట్ యార్డులు, ఎఫ్సీఐ, బేవరేజెస్ ,ఎలక్ట్రిసిటీ స్టోర్, సివిల్ సప్లై, వేర్ హౌసింగ్ కార్పొరేషన్ గోదాములలో పనిచేస్తున్న అమాలీలను ప్రభుత్వ నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. హమాలీలకు సంక్షేమ బోర్డు సాధన లక్ష్యంగా ఈనెల 29న హైదరాబాద్ కమిషనరేట్ ముందు జరుగు ధర్నాలో అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ హమాలి వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు బుర్ర లింగస్వామి, కార్యదర్శి దొండా శ్రీశైలం, కొత్త మాధవ్, జానయ్య లక్ష్మమ్మ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి

నవతెలంగాణ-నూతనకల్



ధాన్యపు కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని తహసీల్దార్ జమీరుద్దీన్ నిర్వాహకులకు సూచించారు.సోమవారం మండలకేంద్రంతో పాటు మండలపరిధిలోని దిర్శనపల్లి ఐకేపీ సెంటర్లను పరిశీలించారు. నిర్వాహకులకు లారీల సప్లై, మిల్లర్ల నుండి ప్రతి సమస్యను వెంటనే తన దృష్టికి తీసుకొస్తే పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, కొనుగోలు కేంద్ర నిర్వాహకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



డుబుల్‌బెడ్‌రూంఇండ్లు ఇవ్వాలని పెట్రోల్ బాటిళ్లతో నిరసన

నవతెలంగాణ- భువనగిరి రూరల్

అర్హులైన నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇప్పించాలని కోరుతూ ఆలేరు కౌన్సిలర్ సమంత రెడ్డి ఆధ్వర్యంలో పేదులు పెట్రోల్ బాటిళ్లతో సోమవారం కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ ఆలేరు పట్టణంలో 64 ఇండ్లు నిర్మించారని, అందులో 40 ఇండ్లు బీఆర్ఎస్ వారికి ఇచ్చారన్నారు. ఈ విషయంపై తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశామన్నారు. కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన స్పందించలేదన్నారు. ప్రజలకు న్యాయం చేయాల్సిన అధికారులు, అధికార పార్టీకి తొత్తులుగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ధర్నా చేస్తున్న మహిళలు తమ ఒంటిపై పెట్రోల్ పోసుకొని నిరసన తెలిపారు. పోలీసులు రంగ ప్రవేశం చేసి, వారిని శాంతింపజేశారు.



దారుణంగా మామిడి రైతు పరిస్థితి

నవతెలంగాణ-కోదాడరూరల్

మామిడి రైతు ఆదివారం వచ్చిన వడగళ్లవానకు పెనుగాలులకు మామిడికాయలు రాలి మామిడి రైతు పరిస్థితి దారుణంగా తయారైంది. వెనుకారులకు మామిడి చెట్లు కొమ్మలు విరిగి మామిడికాయ దాదాపు రాలిపోయింది. ముఖ్యంగా ఎర్రవరం,గుడిబండ, తొగర్రాయి, కాపుగల్లు, నల్లబండగూడెం గ్రామాలలో మామిడితోటలు అధికంగా ఉన్నాయి.రూ.లక్షలు వెచ్చించి మామిడితోటలను కౌలుకు తీసుకున్న రైతుల పరిస్థితి ఇంకా దారుణంగా తయారైంది.ప్రస్తుతం ఉన్న కాయ చెట్లకు కొట్టిన మందులకు సరిపోవని ఆవేదన వ్యక్తం చేశారు.నడిగూడెం మండలకేంద్రానికి చెందిన హసన్ అనే రైతు కోదాడ మేళ్లచెరువు మండలాలలో సుమారు 40 ఎకరాలు కౌలుకు తీసుకున్నాడు. వాటిపై ఇంతవరకు రూ.35 లక్షలు పెట్టుబడి పెట్టాడు.ఇప్పటివరకు వాటిపై సుమారు రూ.4 లక్షల వరకు వచ్చాయి. కాగా ఆదివారం వచ్చిన పెనుగాలులకు తీవ్ర నష్టం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు.అధికారులు స్పందించి మామిడి రైతు కౌలు రైతులను ఆదుకోవాలని కోరుతున్నారు.



అనువంశిక సంఘం నూతనకమిటీ

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని శ్రీ మార్కండేయ పద్మశాలి అనువంశిక సంఘం సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతనకమిటీని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షునిగా చిరందాసు ధనుంజయ, అధ్యక్షునిగా గోశిక స్వామి, ఉపాధ్యక్షులుగా తడక సురేఖ, గోశిక పురుషోత్తం, ప్రధానకార్యదర్శిగా గుర్రం నర్సింహా, సహాయకార్యదర్శిగా జెల్ల రమేశ్, కోశాధికారిగా గోశిక బిక్షపతి, కార్యవర్గ సభ్యులుగా గోశిక రవి, మిర్యాల సత్తయ్య జెల్ల శ్రీనివాస్‌తోపాటు మహిళా సభ్యురాలిగా బడుగు సావిత్రి, లీగల్ అడ్వయిజర్‌గా బాల్యం వెంకటాచలం, గౌరవ సలహాదారులుగా కర్నాటి శంకరయ్య, గోశిక సత్యనారాయణ ఎన్నికయ్యారు.

కార్మికులను విస్మరించి కార్పొరేట్లకు ఊడిగం

- మేడే వారోత్సవాలు జయప్రదం చేయండి
- సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం

నవతెలంగాణ -రామన్నపేట



కేంద్ర ప్రభుత్వం కార్మికుల సంక్షేమాన్ని విస్మరించి కార్పొరేట్లకు ఊడిగం చేస్తున్నదని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరు మల్లేశం విమర్శించారు. సోమవారం మండల కేంద్రంలోని ఆ సంఘం కార్యాలయంలో మండల కమిటీ సమావేశం నాయకులు నకిరేకంటి రాము అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే వారోత్సవాలను ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. చికాగో నగరంలో అధిక పనిగంటలకు వ్యతిరేకంగా కార్మికులు చిందించిన రక్తంతో తడిసిన ఎర్ర జండాలను అన్ని రంగాల కార్మికులు వాడవాడలా ఆవిష్కరణలు చేయాలన్నారు. నూతన లేబర్ చట్టాలతో కార్మికుల పరిస్థితి దుర్భరంగా మారుతున్నాయన్నారు. కార్మికులు సంఘాలు పెట్టుకుని హక్కులకోసం ఉద్యమించే పరిస్థితి లేకుండా పోతుందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల అమ్మకం చేస్తూ దేశసంపదను కాజేస్తుందని విమర్శించారు.మేడే పోరాట అమరుల స్ఫూర్తిని కొనసాగిస్తూ ప్రభుత్వాలు అవలంభించే కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ మేడే వారోత్సవాలను ఘనంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల కన్వినర్ గొరిగె సోములు, జిల్లా కమిటీ సభ్యులు బొడ్డుపల్లి వెంకటేశం, హమాలీ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు భూడిద భిక్షం, గ్రామ పంచాయతీ వర్కర్స్ మండల కార్యదర్శి నకిరేకంటి రాము, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు జుంపాల మహేష్, గాదె కృష్ణ, దండిగ అంజయ్య, ఏనుగ నర్సింహ్మా, మోటె అంజయ్య, బొడ్డు సాలయ్య, మత్స్యగిరి తదితరులు పాల్గొన్నారు.

తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలి



నవతెలంగాణ-మునగాల

అకాలవర్షాలకు తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బుర్రి శ్రీ రాములు డిమాండ్ చేశారు.సోమవారం మండలంలోని వివిధ గ్రామాల్లో ఐకేపీ సెంటర్లలో తడిసిన ధాన్యాన్ని రైతుసంఘం మండలకమిటీ ఆధ్వర్యంలో పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివారం ఐకేపీసెంటర్లలో రైతుల వరిధాన్యపు రాశులు తడిసిపోయాయని ఆవేదన వ్యక్తంచేశారు.తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు కొనుగోలు చేసి ఆదుకోవాలని కోరారు.ఐకేపీసెంటర్‌లోకి లారీలు రావడానికి చాలా ఇబ్బందికరంగా ఉన్నదన్నారు.ట్రాక్టర్ల ద్వారా మిల్లులకు సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.మామిడి, నిమ్మ తోటలు ఈదురు గాలులకు దెబ్బతిన్నాయన్నారు.వెంటనే ప్రభుత్వం స్పందించి మామిడి, నిమ్మ, రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రైతుసంఘం జిల్లా సహాయకార్యదర్శి మేదరమెట్ల వెంకటేశ్వరరావు, రైతుసంఘం జిల్లా కమిటీ సభ్యులు దేవరం వెంకట్‌రెడ్డి, దేశిరెడ్డిస్టాలిన్‌రెడ్డి, చందా చంద్రయ్య, ఎస్‌కె.సైదా, సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం, గోపిరెడ్డి వెంకట్‌రెడ్డి, రాంరెడ్డి, ప్రతాప్‌రెడ్డి రాములమ్మ లింగయ్య, వెంకటేశ్వర్లు, గోపయ్య, పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలుకేంద్రం తనిఖీ

నవతెలంగాణ-పెన్‌పహాడ్



మండలకేంద్రంలోని పీఏసీఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలుకేంద్రాన్ని జిల్లా మానిటరింగ్ ఆఫీసర్, కో ఆపరేటివ్ డిపార్మెంట్ సీనియర్ ఇన్‌స్పెక్టర్ చంద్రకళ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంటాలు వేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించాలన్నారు.కాంటాలు వేగవంతం చేయాలన్నారు.ధాన్యం కొనుగోలుకేంద్రంలో రైతులకు ఇబ్బందులు కలగకుండా సౌకర్యాలు అందుబాటులో ఉంచాలన్నారు.అంతకుముందు పీఏసీఎస్ చైర్మెన్ వెన్నసీతారాంరెడ్డి ధాన్యం కొనుగోలుకేంద్రాన్ని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ సంధ్య, కంప్యూటర్ ఆపరేటర్ లక్ష్మణ్, రైతులు రంగినేని మోహన్‌రావు, శ్రీకాంత్, పవన్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
మంగళవారం 25 ఏప్రిల్ 2023



జాబ్ మేళా

నవతెలంగాణ-మిర్యాలగూడ

ఈనెల 27న కేఎన్ఎం కళాశాలలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ బిక్షమయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వివిధ పట్టణాలలో బ్యాంకులు ఏర్పాటు చేయబోతున్న స్పందన స్ఫూర్తి ఫైనాన్స్ లిమిటెడ్ వారు ఫీల్డ్ ఆఫీసర్ ఉద్యోగ నియమాకాలకు కేఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్లేస్మెంట్ సెల్ ఆధ్వర్యంలో జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు. ఈ జాబ్ మేళాలో ఉద్యోగ నియామక ఇంటర్వ్యూ ఈనెల 27న ఉదయం 10 గంటలకు కేఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ఉద్యోగ నియమకానికి ఇంటర్మీడియట్ కనీస అర్హతగా నిర్ణయించారని, నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఆర్థిక సాయం



నవతెలంగాణ-నల్లగొండ రూరల్

నల్లగొండ మున్సిపాలిటీ 6వ వార్డ్ శాంతి నగర్ చెందిన ఏనుగు వెంకటరెడ్డి అనారోగ్యంతో మరణించారు. సోమవారం ఆయన మృతదేహానికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పిల్లి రామరాజుయాదవ్ పూలమాల వేసి నివాళిలర్పించారు. నల్లగొండ మండలం చందన పెల్లి గ్రామానికి చెందిన పాలడుగు ముత్తమ్మ అనారోగ్యంతో మరణించారు. ఆమె మృతదేహానికి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రెండు కుంటుంబాలకు రూ. 10వేల చొప్పున ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు వరికుప్పల శివ, ఇటికల సత్తయ్య, విక్రమ్‌రెడ్డి, సాయినాథ్ రెడ్డి, వంశీ, ప్రదీప్, నందు, శశి, రాము, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

రియల్ ఎస్టేట్ ఆఫీస్‌గా తహసీల్దార్ కార్యాలయం

- కార్యాలయంలో ఏం జరుగుతుంది...?
- ధరణి ఆపరేటర్ ఆగడాలు ఇంత అంత కావు..
- అంతా నా చేతుల్లోనే... తహసీల్దార్‌కి ఎంత..నాకెంత..?

నవతెలంగాణ-చింతపల్లి



చింతపల్లి మండలంలోని తహసీల్దార్ కార్యాలయం ఒక రియల్ ఎస్టేట్ కార్యాలయంగా మారిందని ప్రజలు ఆరోపిస్తున్నారు. అసలు తహసీల్దార్ కార్యాలయంలో ఏం జరుగుతుందని, ఎవరు ఆఫీసరు ఎవరు బ్రోకర్లు తెలుసుకోవడం కష్టతరమైందని, చిన్నపిల్లల కుల, ఆదాయ సర్టిఫికెట్లతో పాటు డాక్యుమెంట్ల వరకు అంతా తానే అన్నట్టు వ్యవహరిస్తున్నట్టు విమర్శలు వినిపిస్తున్నాయి. అయినా పట్టించుకునే నాధుడే లేడని ప్రజలు ఆరోపిస్తున్నారు. హైదరాబాద్ నుండి చింతపల్లి మండలంలో కొనుగోలు చేసిన రియల్ ఎస్టేట్ వ్యాపారులు మాత్రం ఫోన్ల ద్వారా సమాచారం ఇచ్చి మీరు ఇలా వచ్చి అలా వెళ్తే చాలు అంతా మేము చూసుకుంటానని ధరణి ఆపరేటర్‌పై గతంలో ఎన్నో విమర్శలు వచ్చినా సరిదిద్దుకోవటం లేదని ప్రజలు తెలుపుతున్నారు. చింతపల్లి మండలంలోని కొంతమంది ఎంపీటీసీలు పాస్‌బుక్ లేకుండా, బ్యాంకులో పాస్ బుక్‌లో ఉన్నాయని చెప్పి రిజిస్ట్రేషన్ చేయించి ముడుపులు అప్పజెప్పిన సంఘటనలు కోకొల్లోగా ఉన్నాయని తెలుస్తుంది. ఇదిలా ఉంటే చింతపల్లి మండలంలోని కుర్మపల్లి గ్రామానికి చెందిన ముద్దం సమతమ్మ తాను రిజిస్ట్రేషన్ చేసుకున్న భూమి డిజిటల్ సంతకం కావాలని పలుమార్లు తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్‌కు తెలియజేయగా, ధరణి ఆపరేటర్ మాత్రం పైకం చెల్లించుకుంటే పని అయిపోతుందని బాజాప్తుగా ముత్తం సుమతమ్మ మహిళా రైతుతో అన్నాడని బాధితురాలు వాపోతుంది. తన పేరు మీద 33 గుంటల భూమి ఉన్నప్పటికీ మరో ఎకరం ఏడు గంటల భూమి కొనుగోలు చేశానని ఆ భూమికి డిజిటల్ సంతకం కాలేదని, ఆ డిజిటల్ సంతకం కావాలంటే ముడుపులు తప్పదని ఇలాంటి చిన్న చిన్న విషయాలు ఎలా చెప్పాలని ధరణి ఆపరేటర్ అనడం గమనార్హం. అదేవిధంగా చింతపల్లి మండలంలోని కురుమేడు గ్రామానికి చెందిన బూదాం భూమి కోట్లు విలువ చేసే భూమి రిజిస్ట్రేషన్ 8 గంటలకే ఎలా చేశారని, బడా నాయకుల భూములకు ఓ లెక్క, సాధారణ, మధ్యతరగతి కుటుంబానికి చెందిన రైతులకు ఒక లెక్క... ఇలా పోతే రాను రాను తహసీల్దార్ కార్యాలయం రియల్ ఎస్టేట్ కార్యాలయంగా మారుతుందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. నాగార్జునసాగర్ నుండి ప్రతిరోజు చింతపల్లి తహసీల్దార్ కార్యాలయానికి వచ్చేటువంటి ధరణి ఆపరేటర్, హైదరాబాదులో కోటిన్నర విలువ చేసే ఇల్లును కొనుగోలు చేశారని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా పైఅధికారులు స్పందించి ధరణి ఆపరేటర్‌పై, తహసీల్దార్ పై ఎంక్వయిరీ చేయించాలని ప్రజలు కోరుతున్నారు.

తహసీల్దార్ కార్యాలయం రియల్‌ఎస్టేట్ ఆఫీస్‌గా మారింది

పడకండి కృష్ణయ్య (రైతు)

తహసీల్దారు కార్యాలయం రియల్ ఎస్టేట్ కార్యాలయంగా మారింది. తహసీల్దార్ కార్యాలయంలో ఎలాంటి చిన్న పనికి వెళ్లిన ఎంతిస్తావ్, ఎప్పుడొస్తావ్, లేకపోతే తహసీల్దార్ సమయం లేదంటున్నారు.

డిజిటల్ సంతకం కోసం డబ్బులు అడిగారు

ముద్దం సుమతమ్మ

డిజిటల్ సంతకం కోసం డబ్బులు అడిగారు.కురంపల్లి గ్రామంలోని ఎకరం ఏడు గుంటలకు డిజిటల్ సంతకం కావాలంటే తహసీల్దారు చెప్పిందే వినాలని అన్నారు. వెంటనే ధరణి ఆపరేటర్, తహసీల్దార్‌పై విచారణ జరిపి చర్య తీసుకోవాలి.

ప్రయివేట్ ఆపరేటర్లే అధికారులుగా చలామణి

ఉడుగుంట్ల రాములు (సీపీఐ(ఎం) మండల కార్యదర్శి)

ప్రయివేట్ ఆపరేటర్లు అధికారులుగా చలామణి అవుతున్నారు. తహసీల్దార్ కార్యాలయంలో పనిచేసే ధరణి ఆపరేటర్ తానే స్వయంగా డాక్యుమెంట్లను కొట్టి వారికి అనుకూలంగా రిజిస్ట్రేషన్ చేయిస్తున్నాడు. తక్షణమే ధరణి ఆపరేటర్‌పై విచారణ జరిపించాలి.

మేడే వారోత్సవాలను జయప్రదం చేయండి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి



నవతెలంగాణ-నల్లగొండ

ప్రపంచ కార్మికుల దినోత్సవం పురస్కరించుకొని మే డే వారోత్సవాలను వాడ వాడల ఘనంగా నిర్వహించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి తెలిపారు. తిప్పర్తిలో మేడే సన్నాక సీపీఐ(ఎం) మండల కమిటీ సమావేశం స్థానిక నర్రా రాఘవరెడ్డి భవన్‌లో సోమవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. ప్రపంచవ్యాప్తంగా కుల, మతాల కతీతంగా నిర్వహించుకునే ఏకైక పోరాట దినం మే డేను కార్మికులందరూ ఐక్యంగా, ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. 1886లో అమెరికాలోని చికాగో నగరంలో 8గంటల పని విధానం కొరకు పరిశ్రమ యజమానులకు కార్మికులకు మధ్య జరిగిన పోరాటంలో అనేక మంది కార్మికులు ప్రాణాలు వదిలారని, వారి రక్తంలో తడిసిన జెండా ఎర్ర జెండా కార్మికుల పక్షాన, వారి హక్కుల పరిరక్షణ కోసం అనేక ఉద్యమాలు సాగిస్తూ నేడు 138వ కార్మిక దినోత్సవం జరుపుకోవడానికి సన్నద్ధమైందని తెలిపారు. గతం కంటే నేడు జరగబోయే మే డే ఉత్సవాలు ఒక ప్రాధాన్యతను సంతరించుకోబోతున్నాయని, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దేశంలో మేడే విశిష్టతను దెబ్బతీసే ప్రయత్నాలు చేస్తుందని, విశ్వకర్మ జయంతిని కార్మిక దినోత్సవంగా జరుపుకోవాలనే కుటిల ప్రయత్నం చేస్తుందని, ఇటువంటి దుర్మార్గమైన చర్యలను కార్మిక వర్గం ముక్త కంఠంతో ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు నన్నూరి వెంకటరమణారెడ్డి, మండల కార్యదర్శి మన్నెం బిక్షంరెడ్డి, సీతారామరెడ్డి, చెనగోని వెంకన్న, గండమళ్ళ రాములు, భీమగాని గణేష్, దోంగరి వెంకన్న, జంజిరాల ఉమా, సైదులు, తదితరులు పాల్గొన్నారు.

మే డే వారోత్సవాలను జయప్రదం చేయండి

- సీపీఐ(ఎం) జిల్లాకార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల



నవతెలంగాణ-నకిరేకల్

ప్రపంచ కార్మికుల దినోత్సవం మేడే సందర్భంగా మే 1 నుండి 7 వరకు వాడవాడలా మేడే ని ఘనంగా నిర్వహించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల పిలుపునిచ్చారు. సోమ వారం స్థానిక బొల్లారం యాదగిరి భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. నాటి చికాగో అమరవీరుల స్ఫూర్తితో నేడు దేశంలో బీజేపీ ప్రభుత్వం తీసుకువచ్చిన 12 గంటల పని విధానానికి వ్యతిరేకంగా కార్మికులు పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. మేడే సందర్భంగా శాలి గౌరారం మండల కేంద్రంలో మే 1న వందలాది మంది కార్మికులు, ప్రజలతో భారీ ర్యాలీలు నిర్వహిస్తామన్నారు. పార్టీకి సంబంధం ఉన్న అన్ని గ్రామాలలో, మే డే సందర్భంగా పార్టీ జెండాలను ఎగరవేయాలని కోరారు. మేడే ప్రాధాన్యతను వివరిస్తూ అన్ని గ్రామాలలో పార్టీ జనరల్ బాడీ సమావేశాలను నిర్వహించి కార్మికులను, పార్టీ కార్యకర్తలను మేడే సన్న హకానికి సిద్ధం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి చలకాని మల్లయ్య, మండల నాయకులు మక్క బుచి రాములు, ఎర్ర రమేష్, దేంకల లింగయ్య కల్లూరి లింగయ్య శిర్పంగి అంజి, నూనె గట్టయ్య గుండ్ల పల్లి వెంకన్న, బట్ట లింగ ప్రసాద్, మారోజు శ్రీనివాస్ , సత్యనారాయణ, బైరా బోయిన వెంకన్న, గుండ్ల అంజయ్య, బుర్ర సత్తయ్య, మల్లయ్య , లక్ష్మయ్యా, ఓగోటి యాదయ్య పాల్గొన్నారు.

ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని వాడ వాడనా నిర్వహించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండ శ్రీశైలం



నవతెలంగాణ-చండూరు

మే ఒకటో తేదీన ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని ప్రతి గ్రామంలో వాడవాడనా జెండా పండుగ వాతావరణంతో కార్మిక కర్షక కూలీల ఐక్యతతో పాల్గొని విజయవంతం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం కోరారు. సోమవారం చండూరు మండల కేంద్రంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సమావేశం చిట్టి మల్ల లింగయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గతం కంటే నేడు జరగబోయే మే డే ఉత్సవాలు ఒక ప్రాధాన్యతను సంతరించుకోబోతున్నాయని, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దేశంలో మేడే విశిష్టతను దెబ్బతీసే ప్రయత్నాలు చేస్తుందని, విశ్వకర్మ జయంతిని కార్మిక దినోత్సవంగా జరుపుకోవాలనే కుటిల ప్రయత్నం చేస్తుందని, ఇటువంటి దుర్మార్గమైన చర్యలను కార్మిక వర్గం ముక్త కంఠంతో ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి మోగుదల వెంకటేశం, సహాయ కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ గౌడ్, మండల కమిటీ సభ్యులుచిట్టి మల్ల లింగయ్య, కొత్తపల్లి నరసింహతదితరులు పాల్గొన్నారు.



సీసీ రోడ్డు నిర్మాణపనులను పరిశీలించిన అధికారులు

- నవతెలంగాణ కథనానికి స్పందన

నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల మున్సిపాలిటీ కేంద్రంలో జరుగుతున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులు నాసిరకంగా జరుగుతున్నాయని ఈనెల 16వ తేదీన నాసిరకంగా సీసీ రోడ్లు అనే శీర్షికతో నవ తెలంగాణ దినపత్రికలో వచ్చిన కథనానికి అధికారులు స్పందించారు. ప్రస్తుతం మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డులో జరుగుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను అధికారులు సోమవారం పరిశీలించారు. ఎస్ఈ వెంకటేశ్వర్లు, డీఈ మనోహర్‌రెడ్డి, ఎఈ గౌతం సీసీ రోడ్లను పరిశీలించి కాంట్రాక్టర్‌కి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఈ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సీసీ రోడ్ల నిర్మాణంలో నాణ్యత లోపించకూడదని, పనులు జరుగుతున్నప్పుడు పర్యవేక్షణ తప్పనిసరిగా ఉండాలని, నిర్మాణం పూర్తయిన తర్వాత క్యూరింగ్ తప్పనిసరిగా చేయాలని సదరు కాంట్రాక్టర్‌కి సూచించారు.

రాంరెడ్డి ఆశయాలను నెరవేర్చాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

వేముల రాంరెడ్డి ఆశయాలను సాధించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ కోరారు. సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో వేముల రాంరెడ్డి ప్రథమ వర్ధంతి సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన రాంరెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి మాట్లాడారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం తపించే వారని ఆయన సేవలను కొనియాడారు. ఆయన మరణం పార్టీకి, కుటుంబ సభ్యులకు తీరనిలోటన్నారు. ఆయన చూపిన మార్గాన్ని ఎంచుకొని ఆయన ఆశాయ సాధన కోసం కార్యకర్తలు పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, మూడవత్ రవి నాయక్, డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డి, భవాండ్ల పాండు, శశిధర్ రెడ్డి, గాదె పద్మ సత్యనారాయణ రావు, చెనగని యాదగిరి, దేశిరం నాయక్, కోటి రెడ్డి, రాంచంద్రు, మల్లయ్య రాములు, అఫాన్ అలీ, మాధవ రెడ్డి,పల్లా బిక్షం, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన విద్యకు ముందస్తు ప్రణాళిక సిద్ధం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్యను అందించడానికి కావలసిన మౌలిక వసతుల ఏర్పాటు కోసం ముందస్తు ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి బొల్లారం బిక్షపతి పేర్కొన్నారు. మండల కేంద్రంలో సోమవారం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల సత్రం బడిలో మన ఊరు మనబడి పనులను పరిశీలించారు. 2022- 23 విద్యా సంవత్సరంలో విద్యార్థుల ప్రగతి పత్రికలను తల్లిదండ్రుల సమావేశంలో విద్యార్థులకు అందజేశారు. వేసవి సెలవులలో విద్యార్థులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను తల్లిదండ్రులకు వివరించారు. రాబోవు విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను ఎక్కువ సంఖ్యలో పంపాలని, ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్య అందుతుందని ప్రభుత్వ పాఠశాలలో నిష్ణాత్మకమైన ఉపాధ్యాయులు ఉంటారని విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి కుకుట్ల నరసింహ, పాఠశాల ఉపాధ్యాయులు పిఎస్ వినత, శ్రీకరణ, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విజ్ఞానం వైపు మళ్లించేందుకే జన జాతర

నవతెలంగాణ-దేవరకొండ



సమాజంలో రోజురోజుకు పెరిగిపోతున్న అంతరాలు దోపిడీదారుల కుట్రలకు సబ్బండ కులాలు బలవుతున్నాయని, మూఢనమ్మకాలు, అజ్ఞానం వైపు ప్రజలు తీసుకెళ్తున్నారని, విజ్ఞానం వైపు మళ్ళించడమే జన జాతర ఉద్దేశమని కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చిన్నపాక లక్ష్మి నారాయణ అన్నారు. కేవీపీఎస్, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సోమవారం దేవరకొండ పట్టణంలో పూలే, అంబేద్కర్ జనజాతర కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 28న నల్లగొండ ఎన్జీఆర్ ఫంక్షన్ హాల్లో పూలే అంబేద్కర్ జన జాతర జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ముఖ్యఅతిథిగా ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ కాసిం, కేవీపీఎస్ రాష్ట్ర కార్యదర్శి తప్పెట్ల స్కైలాబ్ బాబు, గిరిజన సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆర్. శ్రీరామ్ నాయక్, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చోలేటి ప్రభాకర్, సుంకిరెడ్డి నారాయణరెడ్డి, పగడాల నాగేందర్, గాదే లింగస్వామి, అనిత, కుమారి, బాబా, చక్రహరి, రామారావు, సుధాకర్ పాల్గొని ప్రసంగిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా నాయకులు పెరిక విజయ్ కుమార్, నల్ల వెంకటయ్య, నల్ల రామస్వామి, బిజిలి లింగయ్య, మండల రాజశేఖర్, మేడి వెంకటయ్య, నాగిళ్ల వెంకటయ్య, జంగయ్య, సతీష్, సుగుణమ్మ తదితరులు పాల్గొన్నారు.

మేడే వారోత్సవాలను ఘనంగా నిర్వహించాలి

ప్రపంచ కార్మికుల దినోత్సవం పురస్కరించుకొని మే 1వ తేదీ నుండి7 వరకు మే డే వారోత్సవాలను వాడ వాడల ఘనంగా నిర్వహించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ అన్నారు. దేవరకొండ నియోజకవర్గ సీఐటీయూ ముఖ్య కార్యకర్తల సమావేశం స్థానిక సీఐటీయూ కార్యాలయంలో సోమవారం రమావత్ సర్వన్‌అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరైన మాట్లాడారు. ఈ సమావేశంలో సీఐటీయూ నాయకులు రమావత్ జబ్బర్, బిజిలి లింగయ్య, ఎల్.లల్లయ్, ఎం.జంగయ్య, ఏ. శ్రీను, ఆర్.లచ్చిరమ్, ఎస్. సుగుణమ్మ, ఎన్. శ్రీను, ఎన్. సాయిలు, ఆర్.రాజు, ఆర్. శంకర్, తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

- కేంద్రాలలో అన్ని సౌకర్యాలూ ఏర్పాటు చేయాలి
- బిల్లుల చెల్లింపులు వెంటనే జరిగేలా చర్యలు తీసుకోవాలి
- కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ టీ.వినయ్ కృష్ణారెడ్డి అధికారులకు సూచించారు. సోమవారం పలు ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సౌకర్యార్థం కేంద్రాల్లో అందుబాటులో ఉంచిన సదుపాయాలను పరిశీలించారు. కొనుగోలు కేంద్రాలలో ధాన్యం రాశులు అధిక సంఖ్యలో ఉన్నందున వెంటనే తేమ శాతం పరిశీలించి నిర్ణీత తేమ శాతం వచ్చిన ధాన్యం తూకం వేయాలని, హమాలీలను పెంచి అదనంగా లారీలను ఏర్పాటు చేసి తూకం వేసిన ధాన్యం మిల్లుకు తరలించాలని ఆదేశించారు. తిప్పర్తి మండలం రాయినిగూడెం గ్రామంలో ఐకేపీ కొనుగోలు కేంద్రంలో ధాన్యం తూకం ఉదయం, సాయంత్రం చేయాలని, లారీలను ఏర్పాటు చేసుకొని ధాన్యం తరలించాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని ఆరా తీశారు. ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే అధికారులకు తెలియచేయాలని చెప్పారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా కొనుగోలు కేంద్రాలను సమర్థవంతంగా నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలలో సేకరించిన ధాన్యం అకాల వర్షాలకు తడిసిపోకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, టార్పాలిన్‌లను సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. ధాన్యం విక్రయించిన రైతులకు వెంటనే బిల్లుల చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో ఇప్పటి వరకు ఒక లక్ష 5 వేల 463 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం రైతుల నుండి కొనుగోలు చేసినట్లు తెలిపారు. కలెక్టర్ వెంట డీఎస్ఓ వెంకటేశ్వర్లు, సివిల్ సప్లైస్ డీఎం నాగేశ్వర్ రావు, సొసైటీల చైర్మెన్లు, సీఈఓలు, సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు.

అర్జీలను వెంటనే పరిష్కరించాలి

ప్రజావాణి ద్వారా ప్రజల నుండి స్వీకరించిన అర్జీలను పరిశీలించి వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ టీ.వినయ్ కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ టీ.వినయ్ కృష్ణారెడ్డి, అదనపు కలెక్టర్ భాస్కర్‌రావుతో కలిసి ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు తమ సమస్యలను తెలుపుతూ అందించిన అర్జీలు స్వీకరించారు. ప్రజల నుండి అందిన అర్జీలను జిల్లా కలెక్టర్ పరిశీలించి ఆయా శాఖల అధికారులకు ఎండార్స్ చేస్తూ ప్రజల సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ కార్యాలయ పరిపాలన అధికారి మోతీ లాల్, వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

ధాన్యం కేంద్రాలను పరిశీలించిన అదనపు కలెక్టర్

నవతెలంగాణ-నల్లగొండ

పట్టణంలోని అర్జాల బావిలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు పరిశీలించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను పరిశీలించి సమస్యలు తెలుసుకున్నారు.రైతు విక్రయించిన ధాన్యం వివరాలు ట్యాబ్ ఎంట్రీ నిర్వహించి బిల్లులు వెంటనే సమర్పించాలని, చెల్లింపులు త్వరితగతిన చేయాలని సూచించారు. ధాన్యం రవాణాకు అవసరమైన లారీలు ఏర్పాటు చేయాలన్నారు. అదనపు కలెక్టర్ వెంట జిల్లా పౌర సరఫరాల అధికారి నాగేశ్వర్‌రావు ఉన్నారు.

వీఓఏల సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ



వివో ఏల సమస్యలను పరిష్కరించాలని మాజీ ఎమ్మెల్యే రేపాల శ్రీనివాస్, సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ కోరారు. గత వారం రోజులుగా చేపట్టిన సమ్మె కొనసాగుతుంది. సోమవారం సీపీఐ(ఎం), రైతు సంఘం నాయకులు, మాజీ ఎమ్మెల్యే రేపాల శ్రీనివాస్ మద్దతు తెలిపారు. వీవోఏలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరపల్లి వెంకటేశ్వర్లు, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డి, సీపీఐ(ఎం) నాయకులు చెనగని యాదగిరి, కోడి రెక్క మల్లయ్య, పల్లా బిక్షం, బిసి సంఘం నాయకులు వివోఏలు పాల్గొన్నారు.

చిట్యాలటౌన్ : చిట్యాల మండల కేంద్రంలో గత 8 రోజులుగా సమ్మె చేస్తున్న వీవోఏలు సోమవారం మోకాళ్ళ మీద, నిలబడి బతుకమ్మ ఆటపాటలతో ప్రభుత్వానికి తమ నిరసనను తెలిపారు. తాము ఎండను లెక్కచేయకుండా డిమాండ్లను పరిష్కరించాలని సమ్మె చేస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు నారబోయిన శ్రీనివాస్ సమ్మె శిబిరాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో వీవోఏల సంఘం నాయకులు ఎద్దుల లక్ష్మి, గుడిసె పద్మ, గుడిసె సువర్ణ, పాకాల సత్యనారాయణ పాల్గొన్నారు.

దేవరకొండ : ఐకెపి విఓఏల సమస్యలు ప్రభుత్వం పరిష్కరించాలని, సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతనం 26000 ఇవ్వాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు. సోమవారం దేవరకొండ పట్టణంలో మండల సమాఖ్య కార్యాలయం ముందు వీవోఏల 8 వ రోజు సోమవారం సమ్మెకు ఆయన మద్దతు తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి నల్ల వెంకటయ్య, రైతు సంఘం మండల నాయకులు బిజిలి లింగయ్య, విఓఏలు వెంకటయ్య, రామదాస్, నగేష్, జంగమ్మ, స్వప్న, దశరథ, నిరంజన్‌రెడ్డి, చెన్నయ్య, కొండలమ్మ, సుశీల, రామస్వామి, తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగాన్ని కాపాడుకుందాం

- పూలే ,అంబేద్కర్ జాతరకు చండూరు నుండి తరలివెళ్దాం
- కేవీపీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి బొట్టు శివకుమార్

నవతెలంగాణ-చండూరు



కుల వ్యవస్థకు మూలమైన మనుధర్మ శాస్త్రాన్ని వ్యతిరేకించి భారత రాజ్యాంగాన్ని రక్షించుకుందామని నల్గొండలో ఈనెల 28వ తేదీన జరిగే పూలే, అంబేద్కర్ జాతరకు చండూరు నుండి వేలాదిమంది తరలివస్తున్నట్టు కేవీపీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి బొట్టు శివకుమార్ తెలిపారు. సోమవారం చండూరు మున్సిపాలిటీలో చౌరస్తాలో జనజాతర కరపత్రాలు సామాజిక ప్రజా కుల సంఘాలతో కలిపి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సబ్బండ కులాలలో ఉన్న సాంస్కృతిక దళాలను ఒకే వేదిక మీదికి తీసుకొచ్చి ప్రదర్శింపజేయడం రాష్ట్రస్థాయి నాయకులు కవులు కళాకారులు మేధావులు ప్రసంగాలు ఆట ఆట మాట ద్వారా ప్రజలను చైతన్యవంతం చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో లిరైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బండ శ్రీశైలం, గీత కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి జేరిపోతుల ధనంజయ, సిఐటియు మండల కన్వీనర్ మోగుదాల వెంకటేశం, పూలే అంబేద్కర్ నియోజకవర్గం చైర్మన్ మలిగే యాదయ్య, పూలే అంబేద్కర్ ఉత్సవాల నియోజకవర్గం అధ్యక్షుడు నారపాక ఆంజనేయులు, మాస కృష్ణ, మాల మాహానాడు నాయకుడు మేడిపల్లి లక్ష్మణ్, అనిల్, ఇరిగి దుర్గాప్రసాద్, బుషి పాక మాణిక్యం, నేరెళ్ల ప్రభుదాస్, అన్నెపాక శంకర్, ఏల్పూర్తి లింగయ్య, ఇరిగి సుధాకర్, వేలాద్రి, ఆకారపు యేసు, బుషిపాక శంకర్, తదితరులు పాల్గొన్నారు.

మామిడితోటలను పరిశీలించిన ఉద్యానవన శాఖ అధికారి

నవతెలంగాణ-అర్వపల్లి



మండలంలోని కుంచమర్తి, తిమ్మాపురం గ్రామంలో అకాలవర్షాలు, వడగండ్లవానతో నష్టపోయిన మామిడితోటలను ఉద్యాన శాఖ అధికారిని వి.స్రవంతి పరిశీలించారు.మండల పరిధిలోని 278 ఎకరాలలో మామిడి తోటలకు నష్టం జరిగినట్లు ప్రాథమిక అంచనా వేసి, ప్రభుత్వానికి నివేదిక ఇచ్చామన్నారు.ఈ కార్యక్రమంలో రైతులు యాకయ్య, నాగరాజు, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.



అనుదినం జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

సూర్యాపేట

మంగళవారం 25 ఏప్రిల్ 2023

దాతల సహకారం మరువలేనిది

నవతెలంగాణ-తుంగతుర్తి

దాతల సహకారాన్ని సద్వినియోగం చేసుకొని,ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం ఎం.గురువయ్య అన్నారు.సోమవారం అన్నారం ఉన్నత పాఠశాలకు సుధాకర్ పీవీసీ సహకారంతో వాటర్‌ప్లాంట్, గ్రీన్‌బోర్డ్,బీరువాలు, డెస్క్ బెంచీలు అందజేశారు.ఈసందర్భంగా ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడారు.మారుమూల ప్రాంతాలలో సహాయ సహకారాలు అందించడమే గుణాత్మక విద్యకు దోహదం చేస్తాయన్నారు.ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ మిట్టగడుపుల అనోక్ పీవీసీ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉత్తమ ఉపాధ్యాయులు గుండా రమేష్, ఉపాధ్యాయ బృందం బింగిలక్ష్మయ్య, పద్మనరేందర్, దేవేందర్, లక్ష్మయ్య, రియాజ్, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

అకాలవర్షం- అపారనష్టం

- కన్నీరు పెట్టుకుంటున్న రైతులు

నవతెలంగాణ-చివ్వెంల

ఆదివారం కురిసిన అకాల వర్షం రైతన్నను నిలువునా ముంచింది. చేతికి వచ్చిన పంట నేలరాలి పోయి రైతులు తీవ్రంగా నష్టపోయారు.ఎండనక వాననక పండించిన రెక్కల కష్టం కండ్ల ముందే కొట్టుకుపోయింది. మండలంలో ఆదివారం ఉరుములు మెరుపులతో కూడిన వడగండ్ల వాన కురిసింది.దీంతో ధాన్యం తడిసి ముద్దైంది. అకాలవర్షంతో అన్నదాతకు కష్టాలు మొదలయ్యాయి.పంటలు భారీగా దెబ్బతిన్నాయి.దీంతో రైతులు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడింది.కోత దశలో ఉన్న వరి వర్షం దెబ్బకు నేలవాలాయి. పూర్తిగా దెబ్బతిన్న పంట రైతన్నకు తీరని నష్టాన్ని మిగిల్చింది. తమను ప్రభుత్వమే ఆదుకోవాలని అన్నదాతలు కోరుతున్నారు.

రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలి

కొంగల రాములు (రైతు)అక్కలదేవిగూడెం



అకాలవర్షాల కారణంగా చేతికి వచ్చిన పంట దెబ్బతిన్నది.వడ్లు పూర్తిగా రాలి నేలపాలయ్యాయి .గడ్డి మాత్రమే మిగిలింది.అప్పులు మిగిలాయి. ప్రభుత్వం రైతులకు పంట నష్టపరిహారం అందించి ఆదుకోవాలి.

రూ.లక్ష పెట్టుబడి పెట్టాను

రైతు శివవీరస్వామి- బండమీది చందుపట్ల



అకాల వర్షాల కారణంగా చేతికి వచ్చిన పంట దెబ్బతిన్నది.నాలుగెకరాల్లో వరిసాగు చేయగా సుమారు రూ.లక్ష వరకు నష్టం వాటిల్లింది.చేతికి వచ్చిన పంట పూర్తిగా నెలరాలింది.పెట్టిన పెట్టుబడి కూడా వచ్చే పరిస్థితి లేదు.సీఎం కేసీఆర్ రైతులను ఆదుకోవాలి.

ప్రభుత్వం పంట నష్టపరిహారం అందించాలి

సమీర్-యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు



అకాల వర్షానికి నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి.అధికారులు తక్షణమే నష్టపోయిన రైతుల వివరాలు ప్రభుత్వానికి అందించి నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరానికి రూ.20 వేల నష్టపరిహారం అందించాలి. పంటనష్టపోయిన దిగులుతో రైతులు ఆత్మహత్య చేసుకోకుండా యుద్ధప్రతిపాదికన పరిహారం అందించాలి.



రంజాన్ క్రికెట్ బహుమతులు పంపిణీ

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 24 వ వార్డు కౌన్సిలర్ ఆస్మానజీర్ ఆధ్వర్యంలో ముస్లిం మైనార్టీ యువకులకు రంజాన్ సందర్భంగా ఏర్పాటు చేసిన క్రికెట్ పోటీలలో విజేత లేని క్రీడాకారులకు ఎమ్మెల్యే సైదిరెడ్డి బహుమతులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన కూడా క్రికెట్ ఆడి క్రీడాకారులను ఉత్సాహపరిచారు.ఈ కార్యక్రమంలో ఇలువల గోపినాథరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



పోస్ట్‌కార్డుల ద్వారా విన్నవించుకున్న కార్యదర్శులు

నవతెలంగాణ-కోదాడరూరల్

నాలుగేండ్ల ప్రొహిబిషన్ పిరియడ్ పూర్తయిన సందర్భంగా తమ సర్వీసులను రెగ్యులర్ చేయాలని జూనియర్ పంచాయతీ కార్యదర్శులు, అవుట్‌సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌కు పోస్టుకార్డుల ద్వారా విన్నవించుకున్నారు.సోమవారం పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం ముందు పోస్ట్‌కార్డులను చూపిస్తూ నిరసన తెలిపారు.పంచాయతీ కార్యదర్శుల సంఘ మండల అధ్యక్షులు వెంకట్‌నారాయణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి అసెంబ్లీలో ప్రకటించిన విధంగా మరొక సంవత్సరం అదనంగా తాము పనిచేశామన్నారు.రాష్ట్రానికి అనేక అవార్డులు సాధించి పెట్టడంలో ఎనలేని కృషి చేశామన్నారు.వీలైనంత త్వరగా ముఖ్యమంత్రి తమ వాగ్దానాన్ని నిలబెట్టుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు ప్రభాకర్, కార్యదర్శి వీరబాబు, బాలరాజు, జిల్లా అధ్యక్షులు ఉపేందర్, అభి, నాగలక్ష్మి, స్వాతి, కవిత, జీవిత, కావ్య పాల్గొన్నారు.



గన్నీబ్యాగుల కొరత లేకుండా చూడాలి

నవతెలంగాణ-మేళ్లచెర్వు

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో గన్నీ బ్యాగుల కొరత లేకుండా చూడాలని, ప్రతి ధాన్యం కొనుగోలుకేంద్రంలోని ధాన్యాన్ని మిల్లర్లకు తోలేందుకు నాలుగు లారీలు కేటాయించాలని తెలంగాణ రైతుసంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు పల్లె వెంకటరెడ్డి, వ్యవసాయకార్మికసంఘం రాష్ట్ర నాయకుడు నాగారపు పాండు డిమాండ్ చేశారు.సోమవారం చింతలపాలెం, మేళ్లచెర్వు మండలాల్లో ధాన్యం కొనుగోలుకేంద్రాలను పరిశీలించారు.ఈ సందర్భంగా రైతుల బాధలను చూసిన వారు మాట్లాడారు. ఆరుగాలం కష్టపడి పంట పండిస్తే అమ్ముకునేందుకు ఖాళీ బస్తాలు లేకపోవడం, మరోపక్క మబ్బులు చేసి రైతులు తీవ్ర ఆందోళనలోఉన్నారన్నారు.ప్రభుత్వం ఖాళీ బస్తాలు ఇచ్చే విషయంలోనూ రైతులను ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు.అనేక మంది రైతుల వారాల తరబడి సెంటర్లు ఓపెన్ కాకపోయినా సెంటర్‌లోని ధాన్యం ఆరబోసుకున్నారన్నారు. ఇప్పటికైనా సరిపడా గన్నీబ్యాగులు అందించి ధాన్యాన్ని మిల్లులకు పంపించేందుకు ఎక్కువ లారీలను వినియోగించాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు వట్టెపుసైదులు, భూక్యా పాండునాయక్, హుజూర్‌నగర్ కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్, మంగమ్మ, శంభిరెడ్డి, సైదానాయక్, గోపాల్ పాల్గొన్నారు.

ప్రజావాణి అర్జీలపై సత్వర చర్యలు చేపట్టాలి

- అకాల వర్షాల వలన తడిసిన ధాన్యం కొనుగోలు చేస్తాం
- పంట నష్టాన్ని అంచనా వేసి ఆదుకుంటాం
- కలెక్టర్ వెంకట్రావు

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్



ప్రజావాణిలో అర్జీదారులు అందించిన అర్జీలను ఆయా శాఖల అధికారులు సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఎస్.మోహన్ రావుతో కలిసి పాల్గొని అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ వే బెక్స్ ద్వారా మాట్లాడుతూ అకాలవర్షాల వలన కల్లాల్లో ఉన్న ధాన్యం అలాగే ప్రభుత్వ కొనుగోలుకేంద్రాలలో తడిసిన ధాన్యం కొనుగోలుకు ప్రత్యేకచర్యలు తీసుకోవాలని తెలిపారు.ఇప్పటికే మంత్రి ఆదేశాల మేరకు జిల్లాలో వేగంగా సంబంధిత శాఖల ద్వారా పంట నష్టం అంచనా వేసి ప్రతిపాదనలు పంపాలని అధికారులను ఆదేశించారు.జిల్లాలో 33 శాతం కంటే ఎక్కువ పంట నష్టం వాటిల్లిన చోట ఉద్యాన, వ్యవసాయ, రెవెన్యూ శాఖల అధికారులు పంట అంచనా వేసి నివేదిక పంపాలని తెలిపారు. ప్రభుత్వ కొనుగోలుకేంద్రాలలో అకాల వర్షాల తడిసిన ధాన్యం అంచనాకు డీఆర్‌డీఏ పీడీ, మెప్మాపీడీ, తహసీల్దార్లు, ఏపీఓలు అంచనా నివేదికను సేకరించాలని పేర్కొన్నారు.తడిసిన ధాన్యం కొనుగోలుకై సివిల్ సప్లై అధికారులు తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఆడిగిన వేంటనే తడిచిన ధాన్యాన్ని పారాబాయిల్ మిల్లుల యాజమాన్యాలు కొనుగోలుకు తమ అంగీకారం తెలిపారన్నారు.జిల్లాలో రెవెన్యూ డివిజన్ల పరిధిలో ఫైల్స్ సత్వర పరిష్కారానికి సమయం వృధా కాకుండా ఈ ఆఫీస్ ద్వారా ఫైల్స్ పంపాలని ఆర్డీఓలకు ఆదేశించారు.ప్రజావాణిలో భూసమస్యలపై 20 దరఖాస్తులు, గ్రామీణాభివృద్ధి శాఖ 9, ఇతర శాఖలకు సంబంధించినవి 1 మొత్తం 30 దరఖాస్తులు అందాయన్నారు.దరఖాస్తులు సత్వర పరిష్కారం కోసం సంబంధిత శాఖలకు చర్యలకోసం పంపించామన్నారు.కలెక్టరేట్ కార్యాలయంలో వడదెబ్బ ప్రథమ చికిత్సాకేంద్రాన్ని ప్రారంభించారు.ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఏఓ శ్రీదేవి, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

సేవాదృక్పథం అలవర్చుకోవాలి

ఆర్యవైశ్య మహిళా సంఘానికి అభినందనలు

కలెక్టర్ వెంకట్రావ్

జిల్లాలో ఎండ తీవ్రత రోజు రోజుకు పెరుగుతున్నందున జిల్లాలో చలివేంద్రాలు ఏర్పాటు చేసి ప్రజల దాహార్తిని తీర్చాలని కలెక్టర్ యస్.వెంకట్రావ్ అన్నారు.జిల్లాలో సచ్ఛందసంఘాలు ముందుకు రావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.సోమవారం కలెక్టరేట్ నందు జిల్లా ఆర్య వైశ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చాలివేంద్రాన్ని కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏర్పాటు చేసిన ఈ చలి వేంద్రం ద్వారా కలెక్టరేట్ కు వచ్చే ప్రజలకు చల్లటి తాగునీటితో పాటు మజ్జిగ రెండు నెలలపాటు అందిస్తున్న ఆర్యవైశ్య మహిళాసంఘాన్ని అభినందించారు.అనంతరం పేద మహిళ జి.రజితకు సంఘం తరపున కలెక్టర్ అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మాశెట్టి అంతరాములు, మహిళా అధ్యక్షురాలు గుండాశ్రీదేవిమురళి, కార్యదర్శి మీలా వీరమణి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే 100కు డయల్ చేయాలి

నవతెలంగాణ-చివ్వెంల

అనుమానాస్పదంగా ఎవరైనా వ్యక్తులు కనబడితే వెంటనే 100కు డయల్ చేయాలని, కొత్త వ్యక్తులకు ఆశ్రయం ఇచ్చేటప్పుడు వారి పూర్తి వివరాలను కలిగి ఉండాలని డీఎస్పీ నాగభూషణం తెలిపారు.సోమవారం పోలీస్‌స్టేషన్ పరిధి లో గల కుడకుడలో గల భాగ్యనగర్‌కాలనీలో డీఎస్పీ ఆధ్వర్యంలో కార్డన్ సెర్చ్ నిర్వహించారు.కాలనీలోని అన్ని గృహాలను తనిఖీ చేసి అను మానితులను విచారించారు. సరైన పత్రాలు లేనటు,నెంబర్‌ప్లేట్ లేని వాహనాలను సీజ్ చేసి చేయడంతో పాటు జరిమానా విధించారు.అనంతరం భాగ్యనగర్ కాలనీ ప్రజలను ఉద్దేశించి డీఎస్పీ నాగభూషణం మాట్లాడుతూ కాలనీలో రోడ్డు భద్రత నియమాలు పాటించాలన్నారు.సైబర్‌క్రైమ్‌పై అవగాహన కలిగి ఉండా లన్నారు.అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడకుండా ఉండాలని ప్రజలకు సూచించారు.ఈ కార్యక్రమంలో సూర్యాపేటరూరల్ సీఐ సోమ్ నారా యణ్‌సింగ్, సూర్యాపేటటౌన్ ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్, చివ్వెంల ఎస్సై విష్ణుమూర్తి,సర్కిల్ పరిధిలోని ఎస్ఐలు,50 మంది సిబ్బంది పాల్గొన్నారు.



ప్రతి ధాన్యం గింజనూ కొనుగోలు చేస్తాం

నవతెలంగాణ-అర్వపల్లి

రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజలు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ఎంపీపీ మన్నె రేణుక లక్ష్మీనర్సయ్య, జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్ అన్నారు. సోమవారం మండలపరిధిలోని ఉయ్యాలవాడ గ్రామంలో ఐకేపీ ధాన్యం కొనుగోలుకేంద్రాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. రైతుల అధైర్యపడవద్దన్నారు.ప్రభుత్వం ఎప్పుడు రైతులకు అండదండగా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ సాగర్ల బుచ్చయ్య, ఉపసర్పంచ్ శనిగారపు సుశీలసత్తయ్య, రైతు కోఆర్డినేటర్ గుండె ఈశ్వర్, గ్రామఅధ్యక్షుడు పిట్టల నర్సయ్య, ఏపీఎం మల్లేష్,సీసీ. సుధాకర్, వార్డుసభ్యులు, రైతులు పాల్గొన్నారు.

తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలి

నవతెలంగాణ-చివ్వెంల

మండలంలోని వివిధ గ్రామాలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని బీజేపీ మండల ప్రధానకార్యదర్శి బిట్టు నాగరాజు డిమాండ్ చేశారు. సోమవారం మండలకేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ అకాల వర్షాలకు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కోరారు. ధాన్యం కొనుగోలు కేంద్రంలో తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు.రాష్ట్రంలో ఫసల్ బీమా యోజన పథకాన్ని అమలు చేసి రైతులను ఆదుకోవాలని కోరారు.



రెండవ విడత 'కంటివెలుగు' ప్రారంభం

నవతెలంగాణ-తిరుమలగిరి

మున్సిపాలిటీపరిధిలోని 13వ వార్డు కమ్యూనిటీహాల్‌లో రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని మున్సిపల్ వైస్‌చైర్మెన్ సంకేపల్లి రఘునందన్‌రెడ్డి, కౌన్సిలర్ ఫత్తేపురం సరిత నాగార్జున కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. కంటి పరీక్షలు చేయించుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాట్లాడుతూ అంధత్వనివారణచర్యల్లో భాగంగా వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.18 ఏండ్లపై బడిన, అవసరం ఉన్న వారికి ఉచితంగా మందులు, కళ్లద్దాలు పంపిణీ చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ మల్లెలవందన, సీహెచ్ఓ మాలోతు బిచ్చునాయక్, సంధ్యారాణి,ప్రవలిక నర్సింహారెడ్డి, రమాదేవి,పూర్ణశేఖర్, విజయ్, ధనమ్మ వార్డు ఆఫీసర్ వెంకన్న, బాబు పాల్గొన్నారు.



విజ్ఞానాన్ని పెంపొందించడమే విశ్వతేజ పాఠశాల లక్ష్యం

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలోని విశ్వతేజ పాఠశాలలో ఫేర్వెల్ డే వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విశ్వతేజ పాఠశాల కరస్పాండెంట్ బూర శ్రీనివాస్ మాట్లాడుతూ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థుల విజ్ఞానాన్ని పెంపొందిస్తూ వారిని ఆదర్శంగా తీర్చిదిద్దటమే మా పాఠశాల లక్ష్యంగా పెట్టుకొని విద్య బోధన సాగుతుందన్నారు.విద్యావ్యవస్థలో వస్తున్న మార్పులు కనుగుణంగా ఉన్నత లక్ష్యాలతో విద్యాబోధన చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఊర్మిళ,ఉపాధ్యాయులు మనీషా, ఉషారాణి, రమాదేవి, జ్యోతి, బీఆర్ఎస్ పట్టణ జాగృతి అధ్యక్షురాలు రహీమా పాల్గొన్నారు.



ఘనంగా గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమం

నవతెలంగాణ-పాలకవీడు

పాలకీడు మండలంలోని గుడుగుంట్లపాలెం, బొత్తలపాలెం గ్రామాల్లో గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమం నిర్వహించారు. అంగన్‌వాడీకేంద్రాలు, ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డులను ఉపాధ్యాయులతో పాటు, ప్రజాప్రతినిధులు అందించి అభినందించారు.సర్పంచులు బోగాల వీరారెడ్డి,కిష్టిపాటి అంజిరెడ్డి, వైస్‌ఎంపీపీ పిన్నెల్లి ఉపేందర్, ఎంపీటీసీ దొంగల వెంకటయ్య, కార్యదర్శి బాబు, దిద్దకుంట్ల పురుషోత్తంరెడ్డితో పాటు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రెడ్డిపల్లి శ్రీనివాస్, అంగన్వాడీ టీచర్లు జానకమ్మ, ప్రేమలత తదితరులు పాల్గొన్నారు.



'కంటివెలుగు'ను సద్వినియోగం చేసుకోవాలి

హుజూర్‌నగర్:అంధత్వ నిర్మూలన కోసం రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని 23వ వార్డు కౌన్సిలర్ జక్కుల వీరయ్య అన్నారు.సోమవారం స్థానిక ఎన్నెస్పీ పాఠశాలలో ఏర్పాటుచేసిన కంటి వెలుగు శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు.పరీక్షలతో పాటు ఉచితంగా అద్దాలను అందిస్తున్నాం న్నారు.అవసరమైన వారికి శస్త్ర చికిత్సలు కూడా చేయడానికి సిఫారసు చేస్తున్నారన్నారు.ఈకార్యక్రమంలో రామకృష్ణ, వైద్యసిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

వర్షంతో పంటంతా నేలపాలు



మోతె :ఆరుగాలం కష్టించి పండించిన పంటలను ఆదివారం సాయంత్రం కురిసినవర్షంతో రైతుల పంటంతా నేలపాలైంది. గ్రామాల్లో ఉన్న ఐకేపీ కేంద్రాలతో పాటు పీఏసీఎస్ కేంద్రాల్లో ఉన్న వరి ధాన్యం తడిసింది.ఒకపక్క వానతో పాటు గాలి తోడై అన్నదాత జీవితాన్ని ఛిద్రం చేసింది .మండలంలో 129 రైతుల కు చెందిన 282 ఎకరాలు వరిధాన్యం పంటకు నష్టం వాటిల్లింది.3.2 ఎకరాల్లో జొన్న, ఆరెకరాల్లో మొక్కజొన్న ధ్వంసమైంది.150ఎకరాల్లో మామిడితోటలకు నష్టం వాటిల్లింది.మండలంలో 166 రైతులకు సంబంధించిన 441.2 ఎకరాల్లో పంట నష్టం వాటిల్లిందని వ్యవసాయాధికారి అరుణ తెలిపారు.రాఘవపురం గ్రామానికి చెందిన మూడు భిక్షం చెందిన ఆరెకరాల్లో వరిపంట నేలపాలైంది.వ్యవసాయాధికారులు గ్రామాల్లో పంటనష్టాన్ని అంచనా వేసి తమకు పరిహారం వచ్చేలా కృషి చేయాలని మండల రైతులు కోరుతున్నారు.



కేవీపీఎస్ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం

నవతెలంగాణ-నేరేడుచర్ల

నేరేడుచర్ల మండలకేంద్రంలోని అరిబండి భవన్‌లో డార్విన్ పరిణామ సిద్ధాంతం చాప్టర్ సీబీఎస్ఈ సిలబస్ తొలగింపును నిరసిస్తూ కేవీపీఎస్ ఆధ్వర్యంలో సోమవారం రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షులు మర్రి నాగేశ్వర్‌రావు మాట్లాడారు. కేంద్రంలో మోడీ అధికారంలోకొచ్చిన 8 ఏండ్లకాలంలో కవులు, రచయితలు, మేధవులు, లౌకికవాదులు, జర్నలిస్టులపై దాడులు, దౌర్జన్యాలు, హత్యలు చేశారన్నారు.దళితులు, క్రిస్టియన్స్, మైనార్టీలపై బీజేపీ, ఆర్ఎస్ఎస్ సంఘ్‌పరివార్ శక్తులు దాడి చేశాయని విమర్శించారు.భారత రాజ్యాంగానికి తూట్లు పొడుస్తూ లౌకికవాదం, ప్రజాస్వామ్యం, సామ్యవాద మతసామరస్యాన్ని కాలరాస్తున్నారని విమర్శించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా నాయకులు దూళిపాలధనుంజయనాయుడు, సీపీఐ(ఎం) టౌన్ కార్యదర్శి కొదమగుండ్ల నగేష్, సీఐటీయూ జిల్లా నాయకులు కందగట్ల అనంతప్రకాశ్, టీడీపీ మండల అధ్యక్షులు ఇంజమూరివెంకటయ్య, కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండలఅధ్యక్షులు ఊట్కూరి సైదులు, కేవీపీఎస్ నాయకులు దోరేపల్లి వెంకటేశ్వర్లు, బీఎస్పీ నాయకులు రాపోలు నవీన్, చిలకరాజు శ్రీను, నీల రామ్మూర్తి, ఎడ్ల సైదులు, కత్తి శ్రీనువాస్‌రెడ్డి, సట్టు వెంకన్న, కర్రి సతీష్‌రెడ్డి, తక్కెళ్ల నాగార్జున, ఎడవెల్లిచంద్రయ్య పాల్గొన్నారు.



పేదలకు డబుల్ బెడ్ ఇండ్ల నిర్మాణానికి రూ.10 లక్షలివ్వాలి

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

అర్హులైన పేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇవ్వాలని లేదా ఇంటి స్థలం లేని నిరుపేదలకు 126 గజాల ఇంటి స్థలం ఇచ్చి ఇంటి నిర్మాణానికి 10 లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సీపీఐఎంఎల్ ప్రజాపంథా ఆధ్వ ర్యంలో సోమవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం వస్తే ప్రతి ఒక్కరికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తానని సీఎం కేసీఆర్ అనేకసార్లు చెప్పారన్నారు..కానీ ఈరోజు వరకు అది అమలు కాలేదన్నారు. ఇప్పటికి రాష్ట్రంలో సుమారు 30 లక్షల మంది నిరుపేదలు ఉండడానికి ఇల్లు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు.ఈ కార్యక్రమంలో పీఓడబ్ల్యూ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్రఅఖిల్,ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి రామోజీ, పార్టీ జిల్లా నాయకులు గొడ్డలి నర్సన్న, లక్ష్మన్న, పీఓడబ్ల్యూ అధ్యక్షురాలు చంద్రకళ, సహాయ అధ్యక్ష, కార్యదర్శులు సంతోషి, సూరం రేణుక, జయమ్మ,జీవన్, గోగుల వీరబాబు, పరుశరామ్, శ్రీదేవి, పట్టణ కార్యదర్శి గులాం, వాజీద్, తదితరులు పాల్గొన్నారు.



ఉపాధిహామీ పనులు కల్పించాలి

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలో ఉపాధి హామీ పనులు కల్పించాలని జీఎంపీఎస్ జిల్లా అధ్యక్షులు కడెం లింగయ్య కోరారు.సోమవారం ఆయన ఉపాధికూలీలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.మున్సిపల్ ఏర్పడడం వల్ల సుమారు 3,000 మంది ఉపాధిని కోల్పోయి చేయడానికి పనులు లేక కూలీలు వివిధ గ్రామాలకు పని వెతుక్కుంటూ వెళ్లాల్సిన పరిస్థితి కూలీలకు వచ్చిందన్నారు.నిరుపేద కూలీలు రెక్కల మీద ఆధారపడుతున్న కుటుంబాలు మున్సిపల్ ఏర్పడడం వల్ల నందాపురం, అనంతారం, ఈదులపరే తండా, నెల్లిబండ తండా, మాలిపురం, తిరుమలగిరి వివిధ గ్రామాల కూలీలు మున్సిపల్ ఏర్పడ్డ తర్వాత జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పని బంద్ చేయడం వల్ల అనేకమంది కూలీలు గ్రామాలను వదిలి వలసలు పోవాల్సిన పరిస్థితి ఏర్పడిందనానరు.

అభ్యాసన నైపుణ్యాలు పెంపొందించుకోవాలి

నవతెలంగాణ-నేరేడుచర్ల

ప్రస్తుత విద్యా సంవత్సరం ముగియడంతో వార్షిక పరీక్షలు, ఫలితాల ప్రకటన, ప్రోగ్రెస్ కార్డుల పంపిణీ తదితర కార్యక్రమాలు ముగియడం,నేటి నుండి వేసవి సెలవులు ప్రారంభ మవుతుండటంతో విద్యార్థులు ఆటవిడుపుగా ఇటీవల పాఠశాలలో ఏర్పాటు చేసిన డిజిటల్ తరగతిలో 'సార్' సినిమాను ఎంతో ఆనందోత్సాహాలతో వీక్షించారని దిర్శించర్ల గ్రామ,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బట్టు మధు అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూవిద్యార్థులు వేసవి సెలవులను అభ్యసన,దస్తూరి నైపుణ్యాభివృద్ధి మెరుగుదలకు ఉపయోగించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీదేవి,వి.శ్రీనివాసరావు, జె.శ్రీనివాస్, అశోక్‌కుమార్, ఎన్.విజయ్‌కుమార్, ఎం.యాదగిరి, ఎన్.కోటిరెడ్డి, శ్రీనివాస్,ఎస్‌కె.సభియ, బి.వెంకటకృష్ణ, బి.శంకర్ పాల్గొన్నారు.

విద్యుద్ఘాతంతో ఏడుగేదెలు మృతి

నవతెలంగాణ-చిలుకూరు



విద్యుద్ఘాతంతో ఏడు గేదెలు మృతి చెందిన సంఘటన సోమవారం మండలంలోని నారాయణపురంలో చోటు చేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని నారాయణపురం గ్రామంలో మాల బాయి దగ్గర విద్యుద్ఘాతంతో కావడంతో ఏడు గేదెలు అక్కడికక్కడే మృతి చెందారు.మృతి చెందిన గేదెల్లో దేశబోయిన వీరయ్యకు చెందినవి రెండు గేదెలు, పర్వత నాగయ్యకు చెందిన ఒక గేదె, కొండ నాగేశ్వర్‌రావుకుచెందిన ఒక గేదె, రెడబోతు లచ్చిరెడ్డికి చెందిన రెండు గేదెలు, దేశబోయిన ఉపేందర్‌కు చెందిన ఒక గేదె ఉన్నాయి.

నేటి నుండి ఏఐకేఎంఎస్ రాష్ట్ర రెండోమహాసభలు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఏఐకేఎంఎస్ రాష్ట్ర రెండవ మహాసభలు ఆలేరు పట్టణంలో మంగళవారం ప్రారంభమవుతాయని నిర్వాహకులు తెలిపారు. మూడు రోజులపాటు జరిగే ఈ కార్యక్రమానికి ఏర్పాట్లు చేస్తున్నారు . ఎంపీడీఓ కార్యాలయం నుంచి వైఎస్సార్ గార్డెన్ వరకు రైతు కూలీ మహా ప్రదర్శన ఉంటుందని 26, 27 తేదీలలో ఎస్ కన్వెన్షన్ హాల్లో ప్రతినిధుల మహాసభ నిర్వహిస్తున్నారు. ప్రజలు రైతు కూలీలు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. మహాసభలో సీపీఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి ఎస్ వెంకటేశ్వరరావు, ఏఐకేఎంఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి అశోక్ గోయల్ ,ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ , హెచ్ సి యు చిట్టిపాటి వెంకటేశ్వర్లు, ఏఐకేఎంఎస్ జాతీయ కార్యదర్శి రైతు స్వరాజ్య వేదిక నాయకులు కన్నెగంటి రవి తదితరులు హాజరై ప్రసంగించనున్నారు.

కల్యాణలక్ష్మీ, సీఎంరిలీఫ్‌ఫండ్ చెక్కులు అందచేత

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్

యాదగిరిగుట్ట మండలం మహబూబ్ పేటలో సోమవారం అంగడి విజయకు మంజూరైన కళ్యాణ లక్ష్మీ చెక్కును కుటుంబ సభ్యులు అంగడి సోములమ్మకు అందచేశారు. సీ.ఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరైన చెక్కులు గాజుల సురేష్ రూ.60వేలు, గాజుల రాజయ్యకు రూ.37500 అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి తోటకూరి అనురాధ, సర్పంచ్ ఆరె స్వరూప మల్లేష్ గౌడ్, ఉపసర్పంచ్ పల్లెపాటి ప్రభాకర్, పీఏసీఎస్ డైరెక్టర్ ఆరె రమేష్, వార్డు సభ్యులు మచ్చ విగ్నేశ్వర్, గాజుల రఘుపతి, మారబోయిన రాములు, తదితరులు పాల్గొన్నారు.



ప్రపంచ మలేరియా దినోత్సవం

- మలేరియా నిర్మూలనపై స్టాల్స్‌ను ప్రారంభించిన కలెక్టర్

నవతెలంగాణ-భువనగిరిరూరల్



ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా ఒక రోజు ముందుగానే జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వైద్య , ఆరోగ్య శాఖాధికారి ఆధ్వర్యములో సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయములో మలేరియా వ్యాధి నిర్మూలన పై అవగాహన శిబిరాన్ని, స్టాల్‌ను ఏర్పాటు చేయగా, ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి హాజరై ప్రారంభించి, మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాలలో మలేరియ , కీటక జనిత వ్యాధుల నివారణ గురించి ప్రజలందరికి అవగాహన కల్పించి , వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించాలన్నారు. ఈనెల 25న ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్ర ఆసుపత్రి నుండి జగదేవ్పూర్ చౌరస్తా వరకు ర్యాలీని నిర్వహించాలన్నారు. ఈ సందర్భముగా జిల్లా వైద్య , ఆరోగ్య శాఖా అధికారి డా కే మల్లికార్జున రావు మాట్లాడుతూ వర్షాకాలములో మలేరియ, డెంగ్యు వంటి వ్యాధులు వచ్చే అవకాశాలు ఎక్కువగా వుంటాయని, వ్యాధి కారక లార్వాలను ఎప్పటికప్పుడు నాశనం చేయాలని , ప్రతి శుక్రవారం డ్రై డే గా పాటించాలన్నారు. ఈ కార్యక్రమములో జిల్లా స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారీ, జిల్లా రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, మలేరియా అధికారి డా పోటు వినోద్ , అసిస్టంట్ మలేరియా ఆఫీసర్ ఎస్.మధు మోహన్‌రావు , సిబ్బంది పాల్గొన్నారు.

జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలని వినతి

నవతెలంగాణ-భువనగిరిరూరల్

మండలంలోని జూనియర్, అవుట్‌సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలని మండల పరిషత్ కార్యాలయం ఎదుట సోమవారం ముగ్గులు వేసి నిరసన తెలిపారు. ప్రతి ఒక్క పంచాయతీ కార్యదర్శులు ముఖ్యమంత్రి కేసీఆర్‌కిపోస్ట్ కార్డును రాసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లాలోని 17 మండలాలలోని 353 గ్రామపంచాయతీ సెక్రెటరీలు పాల్గొన్నారు.



ఆలేరురూరల్‌లో..

ఆలేరురూరల్ : జూనియర్ పంచాయతీ కార్యదర్శులు,అవుట్‌సోర్సింగ్ పంచాయతీ కార్య దర్శులను రెగ్యులర్‌చేయాలని కోరుతూ సోమవారం ఎంపీడీఓ కార్యాలయంలోని గాంధీ విగ్రహానికి సోమవారం వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా కార్యాలయం ముందు ముగ్గులు వేసి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం సీఎం కేసీఆర్‌కు పోస్టుకార్డులు పంపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు కనకరాజు, శ్రీకాంత్ రెడ్డి ,తిరుమల చారి ,శ్రీలత, ,రాహుల్ రెడ్డి ,స్వప్న ,మహేందర్, మల్లేష్ ,ఇందిరా,మిరబాయి, సర్వర్ నాయక్ .రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



భువనగిరిలో...

తుర్కపల్లి : జూనియర్ పంచాయతీ కార్యదర్శులను సర్వీస్ క్రమబద్ధీకరించాలని తుర్కపల్లి మండల పంచాయతీ కార్యదర్శులు ప్రభుత్వాన్ని కోరారు .సోమవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఎదుట ముగ్గులు వేసి నిరసన తెలిపారు. అనంతరం చౌరస్తా లోగల అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. అనంతరం పోస్ట్ కార్డుల ద్వారా ముఖ్యమంత్రి కి ఉత్తరాలు పంపించారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు దార మహేందర్ ,శ్రీనివాస్ ,సందీప్ రెడ్డి, వెంకటేష్ ,సుప్రజ ,సురేష్ ,లాలయ్య, కొండయ్య ,మహేష్ ,రోజా, బాలరాజు ,సోమేశ్ నాయక్, నాగరాజు, మధు ,ఆంజనేయులు, సాయికుమార్ ,అల్తాఫ్ ,మని ప్రసాద్, స్వరూప ,చంద్రమౌళి, అరుణ్ కుమార్ ,గణేష్ ,జ్యోతి, శిరీష ,సాయిలు పాల్గొన్నారు.

29న చలో లేబర్ కమిషనర్

- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు దాసరిపాండు

నవతెలంగాణ-భువనగిరి

హమాలీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈనెల 29న హైదరాబాదులో లేబర్ కమిషనర్ ఆఫీస్ ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు దాసరి పాండు అన్నారు. సోమవారం పట్టణంలోని హమాలి కార్మికులను కలిసి ప్రచారం నిర్వహిస్తూ వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హమాలీ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా ఉన్నాయన్నారు. ఏండ్ల తరబడిగా పనిచేస్తున్న రైస్ మిల్లు బజార్ మార్కెట్ హమాలీ తదితర రకాల కార్మికుల కు పెరుగుతున్న ధరలకనుగుణంగా కూలి రెట్లు పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో వర్కర్స్ యూనియన్ నాయకులు నరసింహ, ఐలయ్య, మల్లయ్య పాల్గొన్నారు.



ధాన్యం కొనుగోలుకేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

- ఎంపీపీ తండ మంగమ్మ శ్రీశైలంగౌడ్

నవతెలంగాణ-ఆత్మకూర్‌ఎం

ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకొని మద్దతుధరను పొందాలని ఎంపీపీ తండ మంగమ్మ శ్రీశైలం గౌడ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని సబ్ మార్కెట్ యార్డులో, మండలంలోని మొరిపిరాల గ్రామంలో ఐకేపీ ధాన్యం కొనుగోల కేంద్రాలను ఆమె ప్రారంభించి మాట్లాడారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. వరుస క్రమంలో ధాన్యం కొనుగోలు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కొడితల నరేందర్ గుప్తా, తహసిల్దార్ జయమ్మ, ఎంపీడీవో యాదగిరి, ఆర్ ఐ చిప్పలపల్లి యాదగిరి, సర్పంచులు జన్నాయికోడె నగేష్, సామ తిరుమల్ రెడ్డి, ఎంపీటీసీ యాస కవిత, మండల రైతు బంధు కోఆర్డినేటర్ యాస ఇంద్రారెడ్డి, జిల్లా డైరెక్టర్లు కోరే బిక్షపతి, బీసు ధనలక్ష్మి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గడ్డం దశరథ గౌడ్, ఉప సర్పంచ్ నవ్య, ఏపిఎం పకీరయ్య, సిసి భాస్కర్, వివో ఏలు శ్యామల, స్వప్న, మౌనిక తదితరులు పాల్గొన్నారు.



రేషన్ డీలర్ల సమావేశం

నవతెలంగాణ-భువనగిరి



జిల్లా కేంద్రంలో రేషన్ డీలర్ల జిల్లా అధ్యక్షుడు ఎలగల రాజయ్య ఆధ్వర్యంలో జిల్లా విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో మే నెలలో జరిగే జిల్లాస్థాయి రేషన్ డీలర్ల ఆకలి కేక సదస్సును జయప్రదంచేయాలని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కందుల శంకర్ పేర్కొన్నారు. జూన్ 5వ వరకు తమ సమస్యలను పరిష్కరించకపోతే నిరవధిక సమ్మె చేస్తామని సమ్మె నోటీసు ఇచ్చినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు మన్నే యాదగిరి. వర్కింగ్ ప్రెసిడెంట్ తవిటి మల్లారెడ్డి. జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేష్ గౌడ్. సంజీవరావు. పార్వతి యాదయ్య. కార్యదర్శి రేపాక రమేష్. జిల్లా కోశాధికారి ఉమా దర్శన్ రెడ్డి. ముఖ్య అతిథి బహుజన ముద్దుబిడ్డ బట్టు రామచంద్రయ్య, జిల్లా కార్యదర్శి నరసింహారెడ్డి.. మోత్కూర్ ఐఎంజి పాయింట్ అధ్యక్షులు సైదులు గౌడ్ అన్ని మండలాల అధ్యక్ష కార్యదర్శులు జిల్లా ముఖ్యులు డీలర్లు పాల్గొన్నారు.

సీఎంరిలీఫ్‌ఫండ్ చెక్కులు అందజేత

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరుపురపాలక సంఘంలోని పలు వార్డులలో సోమవారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పురపాలక సంఘం వైస్‌చైర్మెన్ మొరిగాడి మాధవి వెంకటేష్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్ ఆధ్వర్యంలో దరఖాస్తు చేసుకున్న మరాల సత్తయ్య రూ.60వేలు, బిర్రు నర్మదకు రూ.60 వేలు, గుడారపు లక్ష్మణ్‌రూ.60 వేలు, కర్రె మహేందర్ రూ.49వేలు, శ్రీతి రూ.25వేలు, అల్లం బుజలింగంరూ.27,500 పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో6 వార్డు కౌన్సిలర్ రాయపురం నరసింహులు, మాజీ సర్పంచ్ చింతకింది మురళి, మాజీ ఇన్‌చార్జ్ సర్పంచ్ దాసి సంతోష్, మాజీ పట్టణ అధ్యక్షులు పోరెడ్డి శ్రీనివాస్, బీఆర్ఎస్‌పట్టణ ప్రధాన కార్యదర్శి పత్తి వెంకటేష్, బి ఆర్ ఎస్ పార్టీ అధికార ప్రతినిధి ముదిగొండ శ్రీకాంత్, పట్టణ యూత్ అధ్యక్షులు పూల శ్రవణ్, విద్యార్థి విభాగం అధ్యక్షులు బింగి గణేష్, దయ్యాల సంపత్, సీసా సత్తయ్య, కటకం మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

ఆగం చేసిన అకాలవర్షం

నవతెలంగాణ-ఆలేరురూరల్

అకస్మాత్తుగా వాతావరణంలో మార్పు సంబంధించి గంటసేపు ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం దానికి తోడు రబ్బరు బాల్ అంతా సైజులో మండలంలోని అమ్మనబోలు, మాటూరు



,శర్బనాపురం, తూర్పుగూడెం, కొల్లూరు, గొలనుకొండ గ్రామాలలో వడగండ్ల వాన బీభత్సం సృష్టించింది వరి చేన్లలో వడ్లు మామిడి తోటలలోని మామిడి కాయలు పూర్తిగా నేలరాలిపోయాయి. ఆరుకాలం కష్టపడి పండించిన పంట చేతికి వచ్చే సమయానికి వడగండ్ల వాన పడడంతో చేతికి అందిన పంట పాడైపోయిందని రైతులు కన్నీరు మునిరవుతున్నారు. బండల మీద వరి ధాన్యం ఆరబోసి ఒక్క దగ్గరికి చేస్తానన్న సమయంలోనే ఒక్కసారిగా పది నిమిషాలలో వచ్చిన వర్షానికి తోడు వడగండ్లు రావడంతో కళ్ళలో ఒడ్లు తడిసి ముద్దాయి పెద్ద సైజులో రాళ్ల పడడంతో కొయ్యని వరి పంటలో వరి గింజలు రాలిపోయాయి .మామిడికాయలు దెబ్బలు తగిలి చెల్లా చెదిరయ్యాయి. సుమారు 100 ఎకరాల వరి పంట నష్టం జరిగిందని రైతులు చెబుతున్నారు. 30 ఎకరాల మామిడి తోటలోని కాయలు వడగండ్లు అధికంగా పడడంతో నేలరాలాయి. దీనితో రైతుల బాధ వర్ణనాధికంగా మారిపోయింది ప్రభుత్వం వెంటనే నష్టపోయిన రైతులను ఆదుకోవాలని రైతు సంఘాలు కోరుతున్నాయి.

తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి



ఇటీవల కురిసిన భారీ వర్షానికి కలలో ఉండే దాన్యం తడిసి ముద్దయింది తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు మంగ నరసింహులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ధాన్యాన్ని కొనుగోల కేంద్రాల దగ్గర ధాన్యం పోసి ఉండడంతో టార్పాలిన్లు లేకపోవడం వల్ల వరి ధాన్యం అధికంగా తడిసింది. రెండు మూడు రోజుల నుండి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నారు తేమశాతం చూడకుండా తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతుల కష్టాలు తీర్చాలి.

ప్రజాసమస్యల కోసం కృషి చేసిన వ్యక్తి మల్లారెడ్డి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు

నవతెలంగాణ-వలిగొండరూరల్



జీవితాంతం నీతి నిజాయితీ నిబద్ధతతో ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేసిన గొప్ప వ్యక్తి పైళ్ల మల్లారెడ్డి అని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు,జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య మండల కార్యదర్శి సిర్పంగి స్వామిలు అన్నారు. సోమవారం మల్లారెడ్డి 17 వర్ధంతి సందర్భంగా గ్రామంలో ఆయన స్థూపం వద్ద ఆపార్టీ నాయకులు ఘనంగా నివాళు లర్పించాయి. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ పైళ్ల మల్లారెడ్డి ఉన్నత వర్గంలో పుట్టినప్పటి నుండి సాయుధ తెలంగాణ పోరాట స్ఫూర్తిని పొంది కమ్యూనిస్టు పార్టీ నాయకులుగా చివరిదాకా పనిచేశా రన్నారు. గ్రామానికి సర్పంచ్ గా పనిచేసిన కాలంలో అనేక రకాల అభివృద్ధి పనులతో పాటు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి కులమత బేధాలు లేకుండా అందరితో కలిసి పోయేవారన్నారు. ఆయనలో ఉన్న సేవాగుణం ద్వారా దాత ఎన్నారై పైళ్ల మల్లారెడ్డి ఏర్పాటుచేసిన సుంకిశాల వెంకటేశ్వర స్వామి దేవాలయం,వలిగొండ మండల కేంద్రంలో జూనియర్ కళాశాల నిర్మాణంలో కీలకంగా వ్యవహరించి వాటి నిర్మాణాలు దగ్గరుండి బాధ్యతతో పూర్తి చేయించారని అన్నారు. ఆయన స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలను నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా స్థూపం వద్ద సీనియర్ నాయకులు కొమ్మిడి లక్ష్మారెడ్డి జండా ఆవిష్కరణ చేయగా,వారి కుటుంబ సభ్యులు మాజీ సర్పంచ్ పైళ్ళ సంధ్యారాణి ఆనంద్ కుమార్ రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వర్గ సభ్యులు తుర్కపల్లి సురేందర్, మండల కమిటీ సభ్యులు కందడి సత్తిరెడ్డి, బుగ్గ చంద్రమౌళి, కవిడే సురేష్, స్థానిక శాఖ కార్యదర్శి గూడూరు వెంకటరెడ్డి, సీనియర్ నాయకులు పైళ్ళ పెద్ద మోహన్ రెడ్డి, చిన్న మోహన్ రెడ్డి, పిఎన్ఎం జిల్లా కార్యదర్శి ఈర్ల పెళ్లి ముత్యాలు, పార్టీ నాయకులు మంగ బాలయ్య, చెరుకు జంగయ్య,ఎడవెల్లి రాములు,కాటేపల్లి పాండు, పోలేపల్లి పెద్ద స్వామి మంగ పాండు,గుర్రం సత్తి రెడ్డి,బాల్ రెడ్డి,గూడూరు భగవంత్ రెడ్డి, సత్తయ్య పాల్గొన్నారు.



సీఐటీయూలో మార్కెట్ హమాలీ కార్మికుల చేరికలు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

సీఐటీయూ జిల్లా అధ్యక్షులు దాసరి పాండు జిల్లా నాయకులు మొరిగాడి రమేష్ ఆధ్వర్యంలో ఆలేరు పట్టణంలో సోమవారం మార్కెట్ కమిటీ హమాలీ కార్మికులు సీఐటీయూలో పెద్దఎత్తు చేరారు. ఈ సందర్భంగా దాసరి పాండు కార్మికులకు ఎర్ర జెండాలు అందజేసి స్వాగతం పలికారు.ఈ నెల 29 న లేబర్ కమిషనర్ ఆఫీసు ముందు ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డికొండ నర్సయ్య,గుజ్జ ఎల్లయ్య,క్రిష్ణ, శ్రీకాంత్, జూకంటి సిద్దులు,వీరామల్లు,రమేష్,గోపాల్ జగన్,అంగిరేఖుల సత్యనారాయణ,పోతారం నర్సహ్మ,ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

మహేందర్‌రెడ్డికి ఆహ్వానం

నవతెలంగాణ-భువనగిరి

మే 5న జరిగే ఎరుకల నాంచారమ్మ జాతర ఆహ్వాన పత్రికను యాదగిరి గుట్టలోని ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీసీబీచైర్మెన్ గొంగిడి మహేందర్‌రెడ్డికి సోమవారం ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షులు కుతడి సురేష్ యాదాద్రి అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎరుకలసంఘం ప్రధాన కార్యదర్శి కుతాడి యాదగిరి, జిల్లాఎరుకలసంఘం యువజన విభాగం అధ్యక్షులు కుత్తాటి అంజన్ కుమార్,కావడి శ్రీధర్ యువ జన విభాగం కన్వీనర్ కుతాడి విశ్వనాథ్, నిఖిల్‌కుమార్ పాల్గొన్నారు.



చలివేంద్రం ప్రారంభం

నవ తెలంగాణ -బొమ్మలరామారం

మండల కేంద్రంలో వైఎస్ఆర్‌టీపీ జిల్లా ఉపాధ్యక్షులు సుర్వి వెంకటేష్ గౌడ్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన చలివేంద్రంను సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల జేఏసీ కన్వీనర్ మైలారం జంగయ్య , బుడుమ రమేష్, మైలారం బాలరాజ్ , నీరుడు రఘు, వడ్లకొండ శ్రీనివాస్, నిమ్మల వెంకటేష్ పాల్గొన్నారు

పుట్టపాకలో పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ -సంస్థాన్ నారాయణపురం

మండలంలోని పుట్టపాక గ్రామంలో సోమవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1992-93 ఒకటవ తరగతి నుండి పదవ తరగతి వరకు చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. అప్పట్లో చదువు చెప్పిన గురువులతో కలిసి పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమం జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో అప్పటి ఉపాధ్యాయులు తల్లం లింగయ్య, లక్ష్మీనారాయణ, రామరాజు, సాగర్ రావు, లింగారెడ్డి, దానయ్య, ఏడుకొండలు, దశరథ రెడ్డి,అలెక్స్, కరుణాదేవి హాజరయినారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్లుగా చిటుపోలు శంకర్,గజం మధుసూదన్, దేప స్వరూప,కొలను క్రిష్ణవేణి,సంగీత లక్ష్మి, గంగదేవి ముత్యాలు,దాసరి మల్లేష్,జగన్ మోహన్,కొండోజు భీష్మ,గజం భద్రయ్య, దేవరపల్లి అంజి రెడ్డి లతోపాటుమొత్తం 50 మంది పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



క్లస్టర్ స్థాయి సమీక్షా సమావేశం

నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్

యాదగిరిగుట్ట ఎంపీడీవో కార్యాలయంలో యాదగిరిగుట్ట, రాజపేట మండలాలక్లస్టర్ స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డిమాండ్ రిజిస్టర్ అప్డేషన్, జీపీడీపీ, వైకుంఠ దామం, సెగ్రిగేషన్ షేడ్‌ల ఉపయోగం,డీఎస్ఆర్ యాప్, శానిటేషన్, ఉపాధి కూలీల హాజరు, కూలీలా హజరు ఫోన్ ద్వారా నమోదు చేయడం, నర్సరీల ప్రగతి, మొక్కలకు నీళ్లు అందించడం, క్రీడ ప్రాంగణాల ఏర్పాటు, ఉపయోగం వంటి అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఏ సహాయ ప్రాజెక్టు డైరెక్టర్ శ్యామల, ఎంపీడీఓలు కె.ప్రభాకర్ రెడ్డి, జ్ఞాన ప్రకాష్,ఎంపీఓలు చంద్రశేఖర్, దినాకర్, ఏపీవోలు ఎర్ర నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లను వెంటనే ప్రారంభించాలి

నవతెలంగాణ-రామన్నపేట

ధాన్యం కొనుగోళ్లను వెంటనే ప్రారంభించాలని, అదనపు కాంటాలు వేసి వేగవంతం చేయాలని సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు కందుల హనుమంతు అధికారులను డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక తహసీల్దార్ వలిగొండ ఆంజనేయులుకు రైతులతో కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెల రోజుల నుండి రైతులు మార్కెట్ యార్డ్‌లోకి వడ్లను తీసుకొచ్చి ఇబ్బందులు పడుతున్నారన్నారు. అకాల వర్షాల కారణంగా శుభ్రపరచిన ధాన్యం తడిసిపోవడం వలన మళ్లీ ఆరబెట్టడానికి వ్యయభారాలు మోయాల్సి వస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు మాల్గ లింగయ్య, కడారి సత్తయ్య, కడారి శివ, గోరిగే యాదయ్య, మోటే శ్రీను, ఎం నరసింహ, బండ రాజు, వడ్లకొండ సత్తయ్య, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.



పంచాయతీలో సిబ్బందికి ఉద్యోగభద్రత కల్పించాలి

తుర్కపల్లి :గ్రామపంచాయతీలో పనిచేస్తున్న సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించి, బీమా సౌకర్యం కల్పించాలని గ్రామపంచాయతీ కార్మికుల సంఘం మండల అధ్యక్షుడు పల్లెపాటి లక్ష్మీనరసింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారంమండల పరిషత్ కార్యాలయంలో ఎంపీ ఓ కు సమ్మె నోటీసులు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న కారోబర్లు, బిల్ కలెక్టర్లను అసిస్టెంట్ పంచాయతీ కార్యదర్శిగా ప్రత్యేక హోదా కల్పించి కనీస వేతనం 21 500 ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బోరెడ్డి యాదిరెడ్డి, పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

మేడే వారోత్సవాలను జయప్రదం చేయండి

నవతెలంగాణ-నేరేడుచర్ల

ప్రపంచ కార్మికుల దినోత్సవం పురస్కరించుకొని మే ఒకటో తేదీ నుండి మే డే వారోత్సవాలను వాడవాడనా ఘనంగా నిర్వహించాలని సీపీఐ జిల్లా నాయకులు ధూళిపాల ధనుంజయనాయుడు కోరారు.సోమవారం మండలంలోని చిల్లేపల్లి గ్రామంలో నిర్వహించిన ఏఐటీయూసీ అనుబంధకార్మిక సంఘాల సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు.ఈ సమావేశంలో సీపీఐ మండల కార్యదర్శి ఎల్లబోయిన సింహాద్రి, పట్టణకార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి, తెలంగాణ వ్యవసాయకార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రావుల సత్యం, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకల రాజు,శ్రీను, వెంకట రమణ, రేఖ,ఉపేందర్, శేఖర్, రమేశ్, రాజు, ప్రసాద్ పాల్గొన్నారు.

సూర్యాపేటకలెక్టరేట్ : ప్రపంచ కార్మికులారా ఏకం కండి అనే నినాదంతో జిల్లా వ్యాప్తంగా మే ఒకటి నుండి 7 వరకు మేడే ఉత్సవాలను జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు పార్టీ శ్రేణులకు, అనుబంధ సంస్థలు కార్మిక సోదరులకు పిలుపునిచ్చారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ధర్మభిక్షం భవనంలో నిర్వహించిన జిల్లా ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు అనంతుల మల్లేశ్వరి, జిల్లా కార్యవర్గ సభ్యులు ధనంజయనాయుడు, జిల్లా కౌన్సిల్ సభ్యులు బూర వెంకటేశ్వర్లు, ఖమ్మంపాటి రాము, చామలఅశోక్ తదితరులు పాల్గొన్నారు.

నేరేడుచర్ల : ప్రపంచ కార్మికుల దినోత్సవం మేడేను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి సిరికొండ శ్రీను కోరారు.సోమవారం మండలపరిధిలోని పెంచికల్‌దిన్న గ్రామంలోని అరిబండి ఓంకార్ భవన్‌లో నిర్వహించిన ఆ పార్టీ నేరేడుచర్ల మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు అయ్యేంతవరకు అలుపెరుగని పోరాటాలకు కార్మిక వర్గం సిద్ధం కావాలన్నారు.ఈ సమావేశంలో మండల కమిటీ సభ్యులు మామిడి నాగసైదులు, అల్వాల శ్రీధర్, బూడిగ ధనుంజయగౌడ్, బొప్పని రాణమ్మ, పాలకూరి రాములమ్మ, సీహెచ్.అప్పారావు, పడిశనబోయిన సైదులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శుల పోస్ట్‌కార్డు ఉద్యమం

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండలంలోని వివిధ గ్రామాల్లో విధులు నిర్వహిస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులు కొన్ని రోజులుగా తమని రెగ్యులర్ చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. కార్యాచరణలో భాగంగా జూనియర్ పంచాయతీ కార్యదర్శులు సంఘం మండల అధ్యక్షుడు రమేష్ ఆధ్వర్యంలో ఆదివారం పోస్ట్‌కార్డు ఉద్యమం చేపట్టారు. ఈకార్యక్ర మంలో ఆ సంఘం ఉపాధ్యక్షురాలు దివ్యభారతి, ప్రధానకార్యదర్శి సతీష్, రాజేష్,విజయ్, శ్రవణ్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

విద్యుద్ఘాతంతో గేదె మృతి

నవతెలంగాణ-తుంగతుర్తి

మండలపరిధిలోని గొట్టిపర్తి గ్రామానికి చెందిన రైతు కాసరబోయిన శేఖర్ గేదె ఆదివారం విద్యుత్ వైర్లు తగిలి అక్కడి కక్కడే మృతి చెందింది.గేదె విలువ రూ.6 వేలు ఉంటుంది. తనను ఆర్థికంగా ఆదుకోవాలని బాధితుడు ప్రభుత్వాన్ని కోరుతున్నాడు.

బీఆర్ఎస్ జెండావిష్కరణను విజయవంతం చేయాలి

తిరుమలగిరి :ఎమ్మెల్యే గాదరికిశోర్‌కుమార్ ఆదేశాల మేరకు మండలంలోని అన్ని గ్రామాల్లోనూ నేడు ఉదయం 9గంటలకు నిర్వహించాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు సంకేపల్లి రఘు నందన్‌రెడ్డి కోరారు.ఈ మేరకు ఆయన సోమవారం ప్రకటన విడుదల చేశారు.

కబ్జాకు గురవుతున్న ప్రభుత్వ భూములను కాపాడాలి

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

సూర్యాపేటలో మంత్రి జగదీశ్‌రెడ్డి అనుచరులు ప్రభుత్వ భూములను, గుట్టలను, చెరువులను కబ్జా చేస్తున్నారని, అక్రమార్కుల కబ్జా నుంచి ప్రభుత్వ భూములను కాపాడాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సలిగంటి వీరేంద్ర, జిల్లా ఉపాధ్యక్షులు చల్లమల్ల నర్సింహ, పార్లమెంట్ కో కన్వీనర్ తుక్కని మన్మథరెడ్డి కోరారు.సోమవారం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ ఎస్.మోహన్‌రావుకు వినతిపత్రం అందజేసి మాట్లాడారు. పట్టణంలోని వజ్ర టౌన్ షిప్ పక్కన మంత్రి అనుచరుడు, డీసీఎంఎస్ చైర్మెన్ వట్టె జానయ్యయాదవ్ మూసీ కాలువ రోడ్డు భూమిని ఆక్రమించి నిర్మాణం చేస్తున్నారని ఆరోపించారు. వజ్రటౌన్‌షిప్ కొరకు భూమిని అమ్మిన వ్యక్తికి ఉత్తరం దిక్కున మూసీ కాలువ హద్దుతో అమ్మాడని, కాల్వకు, టౌన్‌షిప్‌కు మధ్యలో 100 ఫీట్లు రోడ్డుకు ఉండగా దానిలో 34 ఫీట్ల రోడ్డును ఆక్రమించారన్నారు.మంత్రి అనుచరులు (ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి ప్రజల ఆస్తులను దోచుకుంటున్నారని ఆరోపించారు. ఈ అక్రమ నిర్మాణంలో మంత్రి జగదీశ్‌రెడ్డికి వాటా లేకపోతే అధికారులతో వెంటనే కూల్చి వేయించాలని డిమాండ్ చేశారు.అంతకుముందు అక్రమ నిర్మాణం వద్ద నిరసన తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి పగిళ్ల సునీంధర్‌రెడ్డి, దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు వల్లాసుఉపేందర్, మైనారిటీ మోర్చా జిల్లా అధ్యక్షుడు మీరుఅక్బర్,మండలఅధ్యక్షులు వెన్న శశిధర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఆరూరి శివ పాల్గొన్నారు.

నూతన కోర్టు భవనానికి త్వరలోనే శంకుస్థాపన

నవతెలంగాణ-కోదాడరూరల్

నూతన కోర్టు భవన నిర్మాణానికి ప్రభుత్వం నుండి అన్ని అనుమతులు వచ్చాయని, త్వరలోనే శంకుస్థాపన చేస్తామని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ తెలిపారు. సోమవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జరిగిన ప్రెస్‌మీట్‌లో ఆయన నూతన భవన నమూనాను ఆవిష్కరించి మాట్లాడారు. న్యాయమూర్తుల, సిబ్బంది నివాసాల కోసం గతంలోనే 3 ఎకరాల భూమిని కేటాయించినట్లు తెలిపారు. నూతనంగా 4 కోర్టుల నిర్వహణకు అనువుగా ఉండేలా భవన నిర్మాణాలు చేసేందుకు 25 కోట్ల రూపాయలు మంజూరయ్యాయని వివరించారు.ప్రస్తుతమున్న రెండుకోర్టులకు అదనంగా సబ్ కోర్టు, అదనపు జిల్లా కోర్టు ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు.కోదాడ ప్రాంతంలో కోర్టుల అభివృద్ధికి అవసరమైన సహకారం ఎల్లవేళలా అందిస్తానని న్యాయవాదులకు హామీ ఇచ్చారు.బార్ అసోసియేషన్ అధ్యక్షుడు దేవబత్తిన నాగార్జునరావు మాట్లాడుతూ కోదాడలో నూతన భవనాల నిర్మాణానికి అనుమతులు మంజూరు చేసి సహకరించిన సీఎం కేసీఆర్‌కు, మంత్రి జగదీశ్‌రెడ్డికి, న్యాయశాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డికి, ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సమావేశంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు గాలి శ్రీనివాస్‌నాయుడు, ప్రధాన కార్యదర్శి సాధు శరత్ బాబు, జాయింట్ సెక్రెటరీ సీతారామరాజు, కార్యవర్గ సభ్యులు శ్రీధర్, చలం,సీనియర్ న్యాయవాదులు వేజెళ్ల రంగారావు, గట్ల నర్సింహారావు, ఈదుల కృష్ణయ్య, బండారు రమేష్, దావీదు, బండి వీరభద్రరావు, మంద వెంకటేశ్వర్లు, కంచర్ల శరత్‌కుమార్, నాగుల్ పాషా తదితరులు పాల్గొన్నారు.



ఎరుకల నాంచారమ్మ జాతరకు ఆహ్వానం

నవతెలంగాణ-భువనగిరిరూరల్

ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి కి మే 5 న జరిగే ఎరుకల నాంచారమ్మ జాతర ఆహ్వాన పత్రికను డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డికి ఆయన నివాసంలో ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షులు కుతాడి సురేష్ సోమవారం అందజేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లి మండలం పిల్లాయిపల్లి గ్రామంలో మే 5 న జరిగే నాంచారమ్మ జాతరకు రావాలని కోరినట్లు తెలిపారు. ఆహ్వానం సంఘం పత్రిక అందజేసిన వారిలో జిల్లా ఎరుకల సంఘం అధ్యక్షులు, నాంచారమ్మ ఉత్సవ కమిటీ సభ్యులు కుతాడి సురేష్ , జిల్లా ప్రధాన కార్యదర్శి కుతాడి యాదగిరి, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు కుత్రాటి అంజన్ కుమార్ ,కావడి శ్రీధర్ యువజన విభాగం కన్వీనర్ కుతాడి విశ్వనాథ్, సంసారం నిఖిల్ కుమార్ లు పాల్గొన్నారు.

వెలువర్తిలో 'కంటివెలుగు'

నవతెలంగాణ-వలిగొండరూరల్

మండల పరిధిలోని వెలువర్తి గ్రామంలో రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎంపీపీ నూతి రమేష్ రాజ్ సోమవారంప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ అన్నా మేరీ శౌరి, జడ్పిటిసి వాకిటి పద్మ అనంతరెడ్డి, నాతాళ్లగూడెం సర్పంచ్ ఉలిపే మల్లేశం, ఏపీఎం జానీ మియా, డాక్టర్ ఉదయ్ కిరణ్, ఏఎన్ఎం ఉషారాణి, వార్డ్ మెంబర్స్, ఆశా వర్కర్స్ పాల్గొన్నారు.

యాదగిరిగుట్టరూరల్: మండలంలోని రామాజీపేటలో సోమవారం కంటి వెలుగు శిబిరాన్ని సర్పంచ్ మొగిలిపాక తిరుమల రమేష్ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఎర్ర పోషయ్య, పంచాయతీ కార్యదర్శి నరేష్, వార్డు సభ్యులు తొలుపునూరి సురేందర్, మల్లేష్, మొగిలిపాక లక్ష్మీశంకర్, పాల సంఘం చైర్మన్ కోల మల్లేష్, మొగిలిపాక రామచందర్, మొగిలిపాక నర్సింహులు, కారోబార్ నర్సింహులు, పల్లె డాక్టర్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నియోజకవర్గ ప్లీనరీని విజయవంతం చేయాలి

నవతెలంగాణ-రాజపేట

నేడు వంగపల్లిలో జరిగే బీఆర్ఎస్ ఆలేరు నియోజకవర్గం ప్లీనరీని విజయవంతం చేయాలని ఆ పార్టీ మండల సెక్రెటరీ జనరల్ సందిల భాస్కర్ సోమవారం ఒక ప్రకటనలో కోరారు. యాదగిరిగుట్ట మండలం వంగపల్లి గ్రామంలో శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఫంక్షన్ హాల్ నిర్వహించనున్నట్టు తెలిపారు. అన్ని గ్రామాల అధ్యక్ష కార్యదర్శులు ఎంపీటీసీ,సర్పంచ్ , ఉప సర్పంచ్, వార్డ్ మెంబర్లు, బి ఆర్ ఎస్ పార్టీ యువకులు, కార్యకర్తలు, కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, హాజరుకావాలని కోరారు.



బియ్యం పంపిణీ

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు పట్టణంలో సిల్క్ నగర్ కాలనీలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన సీత ఉప్పలయ్య కుటుంబానికి, పద్మశాలి చేయూత సభ్యులు డాక్టర్ చింతకింది మురహరి ఆధ్వర్యంలో సోమవారం 50 కిలోల బియ్యం పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి చేయూత సభ్యులు చిక్క శ్రావణ్ కుమార్, వంగరి శివకుమార్, డాక్టర్ చింతకింది వెంకటేష్, గజ్జల రమేష్, చింతకింది వెంకటేష్, బేతి బాలరాజు, ఎన్నం సోమరాజు, ఎలగందుల దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

మిల్లులు కేటాయించకపోవడంతో రైతులకు నష్టం

నవతెలంగాణ-కోదాడరూరల్

ధాన్యపు కొనుగోలు కేంద్రాలకు మిల్లులను కేటాయించక పోవడం ఆలస్యం కావడంతో రైతులకు తీవ్ర నష్టం వాటిల్లిందని లక్ష్మీనారాయణరెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు వం ప్రసాద్‌రెడ్డి అన్నారు.మండలపరిధిలోని గుడిబండ తొగర్రాయి, ఎర్రవరం గ్రామాలలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను వారు సోమవారం పరిశీలించి మాట్లాడారు.ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుక వచ్చిన ధాన్యాపు రాశులకు పట్టాలు కూడా ఇవ్వలేదని, మిల్లులు కేటాయించకపోవడం ఆలస్యం కావడంలో అధికారుల నిర్లక్ష్యం కనిపిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మిల్లులు ధాన్యం కొనుగోలు కేంద్రాలకు త్వరగా కేటాయిస్తే ఇంత అనర్థం జరిగేది కాదన్నారు.

ట్రై సైకిళ్లు పంపిణీ

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణంలోని పెరికభవన్‌లో ఆదిశంకరాచార్య జయంతి సందర్భంగా దివ్యాంగులకు ట్రై సైకిళ్లను ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ చేతుల మీదుగా సోమవారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నిర్వాహకులు శ్రీ కంచి కామకోటి పుష్పగిరి శారదా పీఠాల ధర్మాధికారి, త్రిశక్తి శాంభవి పీఠాధిపతి విష్ణుభొట్ల హరిప్రసాద్‌శర్మ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జయంతి కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు.ఆది శంకరాచార్య జయంతి కార్యక్రమం చేయడం ఎంతో అభినందనీయమన్నారు.పేద బ్రాహ్మణులకు వస్త్రాలను పంపిణీ చేశారు.అనంతరం ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్.ఎంపీపీ చింత కవిత రాధారెడ్డిలను ఘనంగా శాలువాలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ చింతా కవిత రాధారెడ్డి, అల్తాఫ్ హుస్సేన్, ఈదుల కృష్ణయ్య, నయీమ్, పంది తిరపయ్య కౌన్సిలర్ మదార్, వెంపటి మధు తదితరులు పాల్గొన్నారు.

విద్యుద్ఘాతంతో నాలుగు గేదెలు మృతి

నవతెలంగాణ-అనంతగిరి

మండలంలోని యసంతపురం ఆవాసం తెల్లబండతండాల్లో ధరావత్ కోక్యా మూడుగేదెలను, భూక్యా రామ ఒక గేదెను మేపడానికి పొలాలకు తోలుకెళ్లారు.పొలంలో తెగిపడిన విద్యుత్ వైర్లను తగలడంతో విద్యుద్ఘాతమై అక్కడికక్కడే మృతి చెందాయి.వీటి విలువ సుమారు రూ.2 లక్షలు ఉంటుందని రైతులు వాపోయారు.తమను ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని కోరుతున్నారు.

పంచాయతీ కార్యదర్శుల నిరసన

నవతెలంగాణ-రామన్నపేట

నాలుగు సంవత్సరాల సర్వీసు పూర్తి చేసుకున్న జూనియర్, అవుట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులను రాష్ట్ర ప్రభుత్వం రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ సోమవారం మండల పరిషత్ కార్యాలయం ఎదుట ముగ్గులు వేసి నిరసన తెలియజేశారు. అనంతరం సంజీవయ్య నగర్‌లోని డాక్టర్ బీఆర్.అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-మోటకొండూరు

మండలంలోని కొండాపురం గ్రామంలో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రభుత్వ విప్ ,ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పల్ల వెంకట్ రెడ్డి,ఎంపీపీ ఇందిరా సత్యనారాయణ రెడ్డి, మరియు గ్రామ సర్పంచ్ మండల అధ్యక్షుడు బొట్ల యాదయ్య పాల్గొన్నారు.

నిరుపేద ముస్లిముల కండ్లలో ఆనందం నింపిందు మంత్రి

నవతెలంగాణ-సూర్యాపేట

ముస్లింలకు అతి పవిత్రమైన రంజాన్ పండుగను రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి సహకారంతో ప్రతి ముస్లిం ఆనందంగా జరుపుకున్నారని మక్కా మసీద్ హల్కా సదర్ యూసఫ్ బాయ్, మత పెద్దలు ఖదీర్, రహీంలు అన్నారు. సోమవారం స్థానిక చర్చి కాంపౌండ్ లో బి.ఆర్.ఎస్ జిల్లా మైనార్టీ నాయకులు తాహెర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు.ప్రతి నిరుపేద ముస్లిం ఆనందంగా రంజాన్ పండుగను జరుపు కునేందుకు తాను స్వయంగా రంజాన్ పండుగ సామాన్లతో కూడిన ఏడు వేల తోఫాలను అందజేసి పండుగ వేళ ప్రతి ముస్లిం కళ్ళల్లో ఆనందం నింపిన మంత్రి జగదీష్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు. మంత్రి సారథ్యంలో అన్ని మతాలకు సమ ప్రాధాన్యం లభిస్తుందని ముస్లిం మైనార్టీలు ఎంతో అభివృద్ధి చెందుతున్నారని అన్నారు. ముస్లిం మైనార్టీల పక్షాన ఉంటూ వారి అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెడుతున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి, మంత్రి కి ముస్లిం మైనార్టీలంతా అండగా ఉండాలన్నారు. ఈ సమావేశంలో ముస్లిం మైనార్టీ నాయకులు యండి ఉస్మాన్,యస్కె జానీ బాయ్,యస్కె నయీమ్, ముజీబ్,షఫీ,ఫయాజ్, బాబా, మేరాజ్, జమీర్, రియాజ్, పసి, ఇమ్రాన్, జావిద్ తదితరులు పాల్గొన్నారు.



ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు వేగవంతం చేయాలి

నవతెలంగాణ- రాజాపేట

యాసంగిలో రైతులు పండించిన ధాన్యం అకాల వర్షాల వల్ల ధాన్యం నీట మునిగే ప్రమాదం ఉందని ప్రభుత్వం వెంటనే స్పందించి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటను వేగవంతం చేసి రైతులను ఆదుకోవాలని కోరుతూ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ రవికుమార్‌ను కలిసి పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రంఅందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడి రైతులు పండించిన పంట నేలపాలు కాకముందే ప్రభుత్వం స్పందించి తగు చర్యలు తీసుకొని అన్నదాతలను ఆదుకోవాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మసిరెడ్డి సురేందర్ రెడ్డి, రైతు సంఘం నాయకులు సుధాకర్ రెడ్డి , యువజన సంఘం నాయకులు జంగ శ్రావణ్ ఉన్నారు.



టీడీపీకి పూర్వ వైభవం

నవతెలంగాణ-భువనగిరి

టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ఆధ్వర్యంలో తెలంగాణలో పార్టీ పూర్వ వైభవం వస్తుందని ఆ జిల్లా పార్లమెంట్ ఇన్‌చార్జి పి.జీవన్ కుమార్ తెలిపారు. సోమవారం పట్టణంలోని వైఎస్ఆర్ గార్డెన్‌లో పార్లమెంట్ అధ్యక్షులు కుందార కృష్ణ చారి అధ్యక్షతన ఆ పార్టీ సమావేశం నిర్వహించారు ఈ. సందర్భంగా ఆయనమాట్లాడారు. ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవం ఘనంగా నిర్వహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బచ్చు శ్రీనివాసు, దూసరి చంద్రరేకర్, వీరేశం, సుదగానిపాండు, కృష్ణ, బాస్కర్, సతీష్, శ్రీనివాసు, ఆరేరాము పాల్గొన్నారు.

విద్యుత్ శాఖలో నేటి నుండి ఆర్టిజన్స్ సమ్మె

నవతెలంగాణ- ఆలేరుటౌన్

విద్యుత్ శాఖలో తేదీ 25 మంగళవారం నుండి ఆర్టిజన్స్ సమ్మె లోకి వెళ్లనున్నట్లు జిల్లా విద్యుత్ శాఖ సూపర్ ఇండెంట్ ఇంజనీర్, శ్రీనాథ్ ,డివిజనల్ ఇంజనీర్, డిఎస్. మల్లికార్జున్, చౌటుప్పల్ డివిజన్ ఇంజనీర్ విజయ భాస్కర్ రెడ్డి సోమవారం విలేకరులకు ఒక ప్రకటనలో తెలిపారు. మండల, గ్రామస్థాయిలో విద్యుత్ వినియోగదారులకు సరఫరాలో అంతరాయం లేకుండా పర్యవేక్షణ చేయడానికి సిబ్బందిని ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. సమ్మె సమయంలో విద్యుత్తు నియంత్రన, లైన్ల దగ్గర ఎవరైనా అనుమానాస్పదంగా అంతరాయం ఏర్పరచడానికి కనిపించినట్లయితే, గ్రామల , మండల స్థాయి ప్రజా ప్రతినిధులు, అధికారులు ఆయా మండలాలకు చెందిన, అసిస్టెంట్ ఇంజనీర్, విద్యుత్ శాఖ వారికి సమాచారం అందించాలని కోరారు. విద్యుత్తు సరఫరా లో అంతరాయం లేకుండా చూడడానికి, విద్యుత్ శాఖకు తోడ్పాటు అందించాలనికోరారు.



కొడవటూరు సిద్దేశ్వర స్వామిని దర్శించుకున్న మున్సిపల్ ఛైర్మెన్ శంకరయ్య

నవ తెలంగాణ -ఆలేరు టౌన్

ఇటీవల అనారోగ్యం కారణంగా మోకాలు చస్త్రా చికిత్స చేయించుకున్న , ఆలేరు పురపాలక సంఘం ఛైర్మన్ వస్పరి శంకరయ్య సోమవారం జనగామ జిల్లా, బచ్చన్నపేట మండలం, కోడవుటూరు సిద్దేశ్వర స్వామి దేవాలయాన్ని దర్శించుకొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. మొక్కులు చెల్లించుకున్నారు.

ఈ కార్యక్రమంలో దాసి. సంతోష్, దడిగే సత్యం, పత్తి వెంకటేష్, భరత్, మహమూద్ తదితరులు పాల్గొన్నారు.



ప్రజావాణి ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి

నవ తెలంగాణ -భువనగిరి రూరల్

ప్రజావాణి ఫిర్యాదుల సత్వర పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పమేలా సత్పతి జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం నాడు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వివిధ సమస్యలపై ఆమె 28 ఫిర్యాదులను అందుకున్నారు. వాటిలో రెవెన్యూ శాఖ 19, మున్సిపాలిటీ 3, పంచాయతీ శాఖ 2, ఎస్సీ కార్పొరేషన్, ఎక్సైజ్ శాఖ, దేవదాయ శాఖ, ఆర్టీసీ శాఖలు ఒక్కొక్కటి చొప్పున ఉన్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారి, జిల్లా రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ డి శ్రీనివాస్ రెడ్డి, కలెక్టరేట్ పరిపాలన అధికారి ఎం.నాగేశ్వరావు చారి, కలెక్టరేట్ సూపర్డెంట్ నాగలక్ష్మి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

షర్మిల అరెస్టు సరికాదు



నవతెలంగాణ- ఆలేరు రూరల్

టీఎస్పీఎస్సీ ప్రశ్న పత్రం లీకేజీ విషయంలో సిట్ విచారణ జరుగుతుంటే అధికారులని కలిసి వినతి పత్రం ఇవ్వడానికి వెళ్తున్న వైయస్సార్ తెలంగాణ పార్టీ అధినేత్రి షర్మిలను అరెస్టు చేయడం సరికాదని ఆ పార్టీ ఆలేరు నియోజకవర్గ ఇన్‌చార్జి గ్యార నరేష్ అన్నారు. సోమవారం మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ ప్రజాస్వామ్య దేశం లో ప్రతి ఒక్కరూ ప్రశ్నించే హక్కు ఉందన్నారు. రాష్ట్రంలో అన్ని రాజకీయ పార్టీలు సభలు సమావేశాలు జరుపుతుంటే షర్మిలకు పర్మిషన్లు ఇవ్వకపోవడం కేసీఆర్ నియంత పాలనకు నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రాజాపేట మండల అధ్యక్షుడు రంగల్లా శ్రీను,పట్టణ మైనారిటీ అధ్యక్షుడు షేక్ జానిమీయ, మండల ప్రచార కార్యదర్శి గొల్లపల్లి ప్రసాద్.రగాళ్ళ విజయ్‌గ్యార సంతోష్ కుమార్.కొంపల్లి సందీప్‌తదితరులు పాల్గొన్నారు.

డైవర్షన్ రోడ్డు లేక రాకపోకలకు అంతరాయం

నవతెలంగాణ-అడ్డగూడూరు



మండలకేంద్రం నుండి లక్ష్మీదేవికాల్వ గ్రామం వరకు ఆర్‌అండ్‌బి రోడ్డు మంజూరు కాగా గుత్తెదారులు కల్వర్టులు నిర్మాణం చేస్తున్నారు .కల్వర్టులు నిర్మాణం చేసే వద్ద డైవర్షన్ రోడ్డు సరిగా చేయకపోవడంతో రాత్రి కురిసిన వర్షానికి అడ్డగూడూరు నుండి ధర్మారం లక్ష్మీదేవికాల్వ గ్రామాలకు రాకపోకలు మధ్యాహ్నం వరకు నిలిచిపోయాయి. దీంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. గుత్తెదారులు డైవర్షన్ రోడ్డుకు మొరం పోయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వాహనా దారులు ఆరోపిస్తున్నారు. అసలే నల్లరేగడి భూములు వాహనాల గిల్లలకు రేగడి మట్టి అంటుకొని వాహనాలు వదిలి వెళ్లిన వారు ఉన్నారు. మధ్యాహ్నం దారి ఆరినంకా వాహనాలు రాకపోకలు సాగినాయి మళ్లీ సాయంత్రం మళ్ళీ వడగండ్ల వాన కురువడంతో డైవర్షన్ రోడ్డు గుండా వెళ్లే వాహనదారులు ఇబ్బందులు పడుతూ బురదలో ప్రయాణం సాగించారు. గుత్తెదారులు డైవర్షన్ రోడ్డు మొరంతో నిర్మాణం చేసి ప్రయానికులకు ఇబ్బందులు లేకుండా చూడాలని కోరుతున్నారు.

కంటి వెలుగును ప్రారంభించిన ఎంపీపీ

నవతెలంగాణ- అడ్డగూడూర్



మండల కేంద్రంలో గల గ్రామ పంచాయతీ కార్యాలయంలో సోమవారం స్థానిక సర్పంచ్ బాలెంల త్రివేణి అధ్యక్షతన కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎంపీపీ దర్శనాల అంజయ్య ముఖ్య అతిథిగా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ చంద్రమౌళీ, వైద్యాధికారి జిప్రవీణ్ కుమార్ , ఉప సర్పంచ్ వడకాల రణధీర్ రెడ్డి, వార్డు సభ్యులు బైరెడ్డి నర్సిరెడ్డి,దాసరి బాలరాజు,సోమిరెడ్డి కరుణపురుషోత్తంరెడ్డి,గూడెపు రేవతిపరమేష్, కార్యదర్శి క్రిష్ణ, ఆసుపత్రి సిబ్బంది రాజీవ్ హెల్త్ అసిస్టెంట్, పిహైచ్ఎన్ శారద, హెల్త్ అసిస్టెంట్ జానకిరాములు,మరియరాణి,విజయ, క్యాంపు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నిఖిల్,కంటి డాక్టర్ భార్గవి పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



నవతెలంగాణ -ఆలేరురూరల్

మండలంలోని కొలనుపాక గ్రామంలో పల్లె ప్రకృతి వనం పక్కన ధాన్యం కొనుగోలు కేంద్రం సోమవారం మండల ఎంపీపీ గంధ మల్ల అశోక్, పీఏసీఎస్ ఛైర్మెన్ మొగలగాని మల్లేశం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏ గ్రేడ్ ధాన్యం రూ.2060 మద్దతు ధర , బి గ్రేడ్ ధాన్యం రూ.2040 మద్దతు ధర ప్రభుత్వం అందజేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆరుట్ల లక్ష్మీ ప్రసాద్ రెడ్డి, పీఏసీఎస్ వైస్ ఛైర్మెన్ చింతకింది చంద్రకళ ,ఉప సర్పంచ్ మామిడాల అనిత అంజయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నరసింహులు, పీఏసీఎస్ డైరెక్టర్ లు సాగర్ రెడ్డి, మల్లేష్ వార్డు సభ్యులు తోడేటి నరేందర్, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు జంగ స్వామి, నాయకులు నాగరాజు, జగతయ్య, గడ్డం అనిత తదితరులు పాల్గొన్నారు.



బియ్యం అందజేత

నవతెలంగాణ -ఆలేరు రూరల్

మండలంలోని రాఘవపురం గ్రామంలో ఇటీవల మరణించిన చీకట్ల ఎల్లయ్య కుటుంబాన్ని బీజేపీ రాష్ట్ర నాయకులు వట్టిపల్లి శ్రీనివాస్ గౌడ్ సోమవారం పరామర్శించే 50 కిలోల బియ్యం అందజేశారు .ఈ కార్యక్రమంలో మండల ఓబీసీ మోర్చా అధ్యక్షులు పారుపల్లి కృష్ణ, హరి, మల్లయ్య ,సోమయ్య, నాగరాజు ,కిష్టయ్య ,మైపాల్ విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ -ఆలేరురూరల్

మండలంలోని ఫిలాయిపల్లి గ్రామంలో మే 1 నుండి ఐదవ తేదీ వరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఎరుకల నాంచారమ్మ జాతరకి సంబంధించిన పోస్టర్లను జిల్లా కార్యదర్శి కూరాకుల మల్లికార్జున్ ఆధ్వర్యంలో మండలంలోని టంగుటూరు గ్రామంలో ఎంపీటీసీ జూకంటి అనురాధ అనిల్ సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన నాటి నుండి రాష్ట్ర ప్రభుత్వం చిన్న కులాల వెనుకబడిన వర్గాల అభివృద్ధి కోసం కృషి చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ ఎస్టీ సెల్ మండల ఉపాధ్యక్షులు కూరాకుల శ్రీను, ప్రేమ్ చందు, ప్రియాంక ,చందన ,కేశవులు, కళ్లెపు శ్రవణ్, శ్రీను ,సత్య ఋషి ,శేఖర్ ,లక్ష్మయ్య, వెంకటస్వామి ,సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



చిన్నారులను దీవించిన హరి శంకర్ గౌడ్

నవ తెలంగాణ- ఆలేరు టౌన్

హైదరాబాద్, నాగోల్ లోని జె కన్వెన్షన్ లో సుధా గాని ఫౌండేషన్ చెర్మెన్ , ఉమ్మడి నల్లగొండ వరంగల్ ఖమ్మం జిల్లాల ఎమ్మెల్సీ కాంటెస్ట్ అభ్యర్థి సుదగాని హరి శంకర్ గౌడ్, సన్నిహితులు తడిసిన రామ్ రెడ్డి కుమారులు అక్షిత్, చరత్ కుమార్ నూతన పట్టువస్త్రాలంకారణ మహోత్సవానికి హాజరై చిన్నారులను అక్షింతలతో ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సుధ గాని ఫౌండేషన్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కంఠ మహేశ్వర స్వామి ఆలయంలో చోరీ

నవతెలంగాణ-మర్రిగూడ

మర్రిగూడ మండలం యరగండ్లపల్లి గ్రామంలో శ్రీశ్రీశ్రీ కంఠమహేశ్వర స్వామి ఆలయంలో చోరీ జరిగిన సంఘటన సోమవారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం సోమవారం గౌడ కులస్తులు కంఠ మహేశ్వర స్వామి ఆలయంలో పూజలు చేయడానికి ఆలయంలోకి వెళ్లగా మాత సురమాంబ, కంఠ మహేశ్వర స్వామి విగ్రహాల ముందు ఉన్న శివలింగం చోరీకి గురైనట్టుగా గుర్తించామన్నారు. నిందితులను గుర్తించి కఠిన చర్యలు చేపట్టాలని మర్రిగూడ ఎస్ఐ కే. రండ్డికి ఫిర్యాదు ఇచ్చినట్టుగా పేర్కొన్నారు. ఫిర్యాదు ఇచ్చిన వారిలో కుక్కడం ముత్యాలుగౌడ్, కుక్కడం యాదయ్యగౌడ్, యాదయ్య, పీ.శ్రీకాంత్, కే.శ్రీనివాస్, కే.అంజయ్య, ఎం.వెంకటేష్, టీ.సత్తయ్య, వీ.గణేష్, సిహెచ్.నగేష్, తదితరులు ఉన్నారు.

మౌలిక సదుపాయాలతో పాఠశాలల బలోపేతం

నవతెలంగాణ-చందంపేట



మన ఊరు మన బడి పథకంతో ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించి పాఠశాలలను బలోపేతం చేస్తుందని దేవరకొండ శాసన సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. సోమవారం చందంపేట మండల కేంద్రంలో రూ.69.19 లక్షలతో ప్రాథమిక పాఠశాలలో మన ఊరు-మన బడి మొదటి విడత కార్యక్రమానికి ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ ప్రారంభించి మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ విద్యా రంగ రక్షణకు శ్రీకారం చుట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నున్సవత్ పార్వతిచందు నాయక్, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు దొందేటి మల్లారెడ్డి, స్థానిక సర్పంచ్ గోసుల కవితఅనంతగిరి, రైతు బంధు అధ్యక్షుడు బోయపల్లి శ్రీనివాస్‌గౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ముత్యాల సర్వయ్య, రమావత్ మోహన్ కృష్ణ, బొల్లు రామకృష్ణ, బొద్దికురా మహాలక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగు ప్రారంభం

నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల మండలం నేరడ గ్రామంలో రెండో విడత కంటి వెలుగు శిబిరాన్ని సోమవారం ఎంపీపీ కొలను సునీత వెంకటేష్ గౌడ్ జెడ్పీటీసీ సుంకరి ధనమ్మ, వైస్ ఎంపీపీ మర్ల అలివేలు రాంరెడ్డి, సర్పంచ్ శోభ వెంకట్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నర్సింహ, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు సన్యాసిరావు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

బస్సు సౌకర్యాలు కల్పించాలి

నవతెలంగాణ-మునుగోడు



మునుగోడు మండలం నుండి జిల్లా పట్టణ కేంద్రాలకు వెళ్లేందుకు బస్సు సౌకర్యాలు లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే బస్సు సౌకర్యం కల్పించాలని మునుగోడు సర్పంచ్ మిర్యాల వెంకన్న డిమాండ్ చేశారు. మునుగోడు నుండి దిల్‌షుక్‌నగర్‌కు ఉదయం 5 గంటల సమయంలో బస్సు సౌకర్యం కల్పించాలని సోమవారం ఆర్టీసీ డిపో మేనేజర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునుగోడు మండలానికి ఇరువైపులా ఉన్న మండలాలకు వెళ్లేందుకు కనీస బస్సు సౌకర్యం లేకపోవడంతో నిత్యం ప్రయివేట్ వాహనాలను ఆశ్రయించాల్సిన పరిస్థితి దాపరించిందని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే మునుగోడు నుండి చండూర్, నార్కట్‌పల్లి, చిట్యాల మండలాలకు వెళ్లేందుకు బస్సు సౌకర్యాలను కల్పించాలని కోరారు. బస్సుల సౌకర్యం కోసం వారం రోజుల్లో ఆర్టీసీ అధికారులు చొరవ చూపకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

రిలే నిరాహార దీక్షకు మహిళా సంఘాల మద్దతు

నవతెలంగాణ-మునుగోడు

మండలంలోని కృష్టపురం గ్రామంలో నూతనంగా నిర్మాణం చేపడుతున్న ఫార్మా కంపెనీ అనుమతులు రద్దు చేయాలని గత నాలుగు రోజులుగా చేపడుతున్న రిలే నిరాహార దీక్షకు సోమవారం కిష్టాపురం గ్రామానికి చెందిన జానకి మహిళా సంఘం మద్దతు తెలిపింది. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి జాజుల అంజయ్య, ఫార్మా వ్యతిరేక కమిటీ అధ్యక్షులు ఎంపీటీసీ భీమనపల్లి సైదులు, గ్రామ కమిటీ నందిపాటి వెంకన్న, జానకి మహిళా సంఘం, లీడర్ సురిగి రేణుక, మునుకుంట్ల మహేశ్వరి, ప్రేమలత, వాణిశ్రీ, దుర్గమ్మ, లింగమ్మ నాగమ్మ పార్వతమ్మ, నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

26 న జాతీయ మైనార్టీ కమిషన్ సభ్యురాలి రాక

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

జాతీయ మైనార్టీ కమిషన్ సభ్యురాలు సయ్యద్ షహెజాది ఈ నెల 26 న జిల్లాకు రానున్నారు. ఉదయం 11 గంటలకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్, వివిధ శాఖల అధికారులతో ప్రధాన మంత్రి నూతన15 సూత్రాల కార్యక్రమం, మైనార్టీల సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న కార్యక్రమాలపై సమీక్షించనున్నారు. మధ్యాహ్నం 3 గంటలకు జైన్, పార్శి, సిఖ్, బౌద్ధ, క్రిస్టియన్, ముస్లిం మైనార్టీ ప్రముఖ ఆధ్యాత్మిక నాయకులతో ఆర్ అండ్ బీ అతిథి గృహంలో సమావేశం నిర్వహిస్తారు. జాతీయ మైనార్టీ కమిషన్ సభ్యురాలు సయ్యద్ షహెజాది ఈ నెల 26 న నిర్వహించనున్న సమీక్ష సమావేశంకు సంబంధించి జిల్లా కలెక్టర్ టీ.వినయ్ క్రిష్ణారెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఖుష్బుగుప్తాతో కలిసి వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్‌లతో సోమవారం తన చాంబర్‌లో పూర్వ సమీక్ష సమావేశం నిర్వహించారు. మైనార్టీలకు అమలు చేస్తున్న పథకాలకు సంబంధించి ఆయా శాఖలు పూర్తి వివరాలతో నోట్స్ గణాంకాల తో సహా జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారికి సమర్పించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి గోశిక బాలకృష్ణ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయాలి

- మునుగోడు మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు

నవతెలంగాణ-చింతపల్లి



నల్లగొండ జిల్లా సమగ్ర అభివృద్ధి జరగాలంటే పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా డిండి లిఫ్టును పూర్తి చేసి దేవరకొండ, మునుగోడు నియోజకవర్గాలకు సాగునీరు అందించాలని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు, మునుగోడు మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో సోమవారం సీపీఐ మండల సమితి సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి యాదగిరిరావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఈనెల14 నుండి మే 14 వరకు బీజేపీ కో హటావో దేశ్ కో బచావో పేరుతో సీపీఐ జాతీయ సమితి ఇచ్చిన పిలుపులో భాగంగా దేవరకొండ నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో ఇంటింటికి సిపిఐ నినాదంతో ప్రజలను చైతన్యం చేస్తుందన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకపోగా తెలంగాణపై వివక్షతో వ్యవహరిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తూ అణగారిని వర్గాల రిజర్వేషన్లను కాలరాస్తూ, పెట్టుబడుదారులకు కొమ్ముకాస్తున్నారని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక పాలన పైన కమ్యూనిస్టు పార్టీ సాగించే పోరాటంలో ప్రజలంతా కలిసి రావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి పోలే వెంకటయ్య సహాయ కార్యదర్శి ఆరెకంటి రాధాకృష్ణ ఏఐటీయుసి నాయకులు సేకరాచారి, గుండ్ల పెల్లి ఇద్ది రాములు మల్గం నరసింహ కానూరు వీరయ్య వేముల బుచ్చయ్య వట్టి కోట శ్రీకాంత్ సైదులు రామకృష్ణ వెంకటయ్య శంకర్ తదితరులు పాల్గొన్నారు.

రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామంలో గల పెద్దమ్మ తల్లి యువజన సంఘం (ముదిరాజ్) ఆధ్వర్యంలో ఈటెల రాజేందర్‌పై రేవంత్‌రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యల నిరసిస్తూ సోమవారం దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ ఈటల రాజేందర్ ముదిరాజ్ ముద్దుబిడ్డ అయిన ఈటలను రేవంత్‌రెడ్డి అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిట్యాల మండల కోశాధికారి గుండెబోయిన నరసింహ ముదిరాజ్, మండల యువజన విభాగ నాయకులు మోర రామరాజు, మోర సురేష్, మోర నరేష్, మోర రాములు, గుండెబోయిన (పెద్ద)నరసింహ, పిట్టల కోటి, యాట వేణు తదితరులు పాల్గొన్నారు.

గిరిజన సంక్షేమ శాఖ నుండి 15 లక్షల చెక్కు పంపిణీ

నవతెలంగాణ-దేవరకొండ



గిరిజన సంక్షేమ శాఖ నుండి మంజూరైన రూ.15 లక్షలు నాబార్డ్ మైత్రి ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ డైరెక్టర్లు నేనావత్ కిషన్ బావోజీ కోర్ర శ్రీను లక్ష్మా నాయక్ సోమవారం చెక్కును అందుకున్నారు. ఐటి శాఖ మంత్రి కేటీఆర్, గిరిజన శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ చేతుల మీదుగా హైదరాబాదులోని బంజారా భవన్‌లో తీసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజనుల కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టినారని తెలిపారు. ఈ సబ్సిడీ చెక్కును అందుకున్నందుకు దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్, మంత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజు తదితరులు పాల్గొన్నారు.

సారాను నిర్మూలించాలి

నవతెలంగాణ-దేవరకొండ

గ్రామాలలో నాటు సారా అరికట్టేందుకు అందరూ కృషి చేయాలని అబ్కారీ అసిస్టెంట్ సూపరింటెండెంట్ చాణక్య అన్నారు. సోమవారం దేవరకొండ మండలం శకృతండా గ్రామ పరిధిలోని బండ మీద తండాలో నాటు సారాను నిర్మూలించాలని, స్థానిక యువకులు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. నాటు సారా తాగడం వల్ల అనేక రకాల ఆరోగ్య సమస్యలు వస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచు ముత్యాలి-సీత్య నాయక్, ఎంపీటీసీ కొర్ర గౌతమి-రాంసింగ్ నాయక్, ఎక్సైజ్ సీఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ సూర్యప్రకాష్, సివిల్ ఎస్ఐ వెంకటయ్య, గ్రామస్థులు మోహన్‌లాల్, రమేష్, ఆల, సూర్య, హరి, చిన్న తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లలో అవినీతిని అరికట్టాలి

- కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు దుబ్బాక నరసింహారెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ

ధాన్యం కొనుగోళ్లలో తరుగు పేరుతో జరుగుతున్న అవినీతిని అరికట్టాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దుబ్బాక నర్సింహారెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలోని రాక్ హిల్స్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి కల్లాల వద్ద రైతులు పడుతున్న బాధలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 80 శాతం రబీలో వరికోతలు ముగిశాయని, పంటను కొనుగోలు కేంద్రాల్లో పోశారని, కానీ నేటికి కొన్ని కేంద్రాల్లో కొనుగోళ్ల ప్రారంభం కాలేదన్నారు. అకాల వర్షాలతో ధాన్యం తడుస్తుందని వెంటనే కొనుగోళ్ల ప్రారంభించి తడిసిన ధాన్యం కొనుగోలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ జిల్లెపల్లి పరమేష్, పట్టణ అధ్యక్షుడు అల్లి సుభాష్ యాదవ్, నాయకులు సుంకిరెడ్డి వెంకటరెడ్డి, పిన్నపురెడ్డి జాన్‌రెడ్డి, పాశం సంజీవరెడ్డి, కోమటిరెడ్డి అంజిరెడ్డి, సర్పంచ్ నరసింహ, సైదులు, పుట్ట చందు, దుప్పలపల్లి మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

కరపత్రం విడుదల

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

ఎలక్ట్రానిక్ ఇన్ఫర్మేషన్ రిసోర్సెస్, పరిశోధన నైపుణ్యాల కు సంబంధించిన నేషనల్ వేబీనార్ కర పత్రాన్ని సోమవారం స్థానిక ఎన్జీ కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ గణశ్యామ్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్జీ కళాశాల గ్రంథాలయ శాస్త్ర విభాగం, బలానీ ఇన్ఫోటెక్, నోయిడా సౌజన్యంతో జాతీయ వేబినార్ ఎలక్ట్రానిక్ ఇన్ఫర్మేషన్ రిసోర్సెస్, పరిశోధన నైపుణ్యాలపై ఈ 27న గూగుల్ మీట్ వర్చువల్ ద్వారా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ నేషనల్ వేబీనార్ లో ఆన్లైన్ ఎడ్యుకేషనల్ రిసోర్సెస్ , అకాడమిక్ రైటింగ్, నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ-2020, ఉన్నత విద్యలో పరిశోధన వ్యాసాలు రాయడం ఈ సదస్సులో అధ్యాపకులు, గ్రంథ పాలకులు, పరిశోధకులు, డిగ్రీ, పీజీ చదువుతున్న విద్యార్థులు ఎవరైనా రిజిస్ట్రేషన్ చేసుకొని ఉచితంగా వేబినార్లో పాల్గొని విజయవంతం చేయాలని పేర్కొన్నారు. వెభినర్లో పాల్గొన్న వారికి ఎలక్ట్రానిక్ సర్టిఫికెట్ ఈమెయిల్ కి వస్తుందని, వేబీనార్ ముఖ్య వక్తగా డాక్టర్.నికిత వంజరి మాట్లాడుతారని వేబీనార్ కన్వీనర్ డాక్టర్. దుర్గాప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ సయ్యద్ మునీర్, అంతటి శ్రీనివాసులు, అధ్యాపకులు దీపిక, భాగ్యలక్ష్మి, శ్రీనివాస్ రెడ్డి, సుబ్బారావు, శ్రీనివాస్, చంద్రశేఖర్, మల్లేష్ శివరాణి, స్రవంతి, సరిత, మహేశ్వరి, మణెమ్మ వేబినార్ కో-కన్వీనర్ గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

జెండా పండుగకు హాజరుకావాలి

నవతెలంగాణ-చిట్యాలటౌన్

బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళవారం ఉదయం 8.30 గంటలకు చిట్యాల పట్టణ కేంద్రంలోని పాత కూరగాయల మార్కెట్ గేటు వద్ద గల దిమ్మ వద్ద పార్టీ జెండా ఆవిష్కరణ ఉంటుందని మున్సిపల్ చైర్మెన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణానికి చెందిన పార్టీ శ్రేణులు హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు.

నదీ జలాల పంపిణీలో తెలంగాణకు అన్యాయం

- సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహారెడ్డి

నవతెలంగాణ-దేవరకొండ



నది జలాల పంపిణీలో కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు అన్యాయం చేస్తుందని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నరసింహారెడ్డి అన్నారు. సీపీఐ ఇంటింటికి ప్రచార యాత్ర 9వ రోజు సోమవారం మైనంపల్లి, కొర్రతండ, మర్రిచెట్టుతండ, దుబ్బతండ, మడమడక, శాకవెల్లి, అంబటోనిగూడెం గాజీనగర్, చింతచెట్టుతండ, బాపూజీనగర్, కోల్ ముంతల్పహాడ్, రామునిగుండ్ల గ్రామాల్లో కరపత్రాలు పంచుతూ ప్రచారయాత్ర నిర్వహించారు. తెలంగాణకు ఇచ్చిన హామీలను అనులు పరచని బీజేపీ ప్రభుత్వాన్ని సాగనంపాన్నారు. అధికారంలోనికి వచ్చిన నరేంద్ర మోదీ నాయకత్వంలోని బీజేపీ ప్రభుత్వ విధానాల వల్ల దేశంలోని వివిధ రంగాల్లో జరుగుతున్న అన్యాయాలను, దేశ సమైక్యత, సమగ్రతలకు లౌకిక, ప్రజాస్వామ్య వ్యవస్థకు ప్రభుత్వరంగ సంస్థల విధ్వంసానికి పాల్పడుతూ దేశ, రాష్ట్ర ప్రజలకిచ్చిన హామీలు అమలు చేయకపోగా, తెలంగాణపై వివక్షతతో వ్యవహరిస్తుంది. నేటికీ కృష్ణా జలాల పంపిణీలో తీవ్రమైన అన్యాయం, జాప్యం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరిజన సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి రమావత్ అంజయనాయక్, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి, బొడ్డుపల్లి వెంకటరమణ, ఎం.డి. మైనోద్దీన్, ఎస్. కానక చారి, గుమ్మకొండ వెంకటేశ్వర్‌రెడ్డి, నూనె రామస్వామి, దేపా సుదర్శన్‌రెడ్డి, బొల్లే శైలేష్, వలమల్లఆంజనేయులు, నూనె వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.



వాటర్ క్యాన్ల పంపిణీ

నవతెలంగాణ- రాజాపేట

రాజాపేట మండల కేంద్రంలో పుట్ట హనుమాన్ ,శివాలయం మెయిన్ బజార్లో బీర్ల ఫౌండేషన్ చైర్మెన్ , టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆలేరు నియోజకవర్గం ఇన్‌చార్జ్ సహకారంతో సోమవారం వాటర్ క్యాన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు మహేందర్ గౌడ్, మంచాల వీరేశం, మాజీ అధ్యక్షులు నాయకులు బిర్రు లవన్ కుమార్ ,ఎక్కల దేవి వెంకటేష్ ,పొట్ట బత్తిని వెంకటేష్ , తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న మండల దీక్ష

నవ తెలంగాణ-రాజాపేట

రాజపేట మండలం లోని రఘునాధపురం గ్రామాన్ని మండలం ఏర్పాటు చేయాలని ప్రభుత్వం వెంటనే గెజిట్ ను విడుదల చేయాలని కోరుతూ చేస్తున్న రిలే నిరాహార దీక్ష సోమవారం 258వ చేరుకుంది.ఈ దీక్షకు బల్లమహేష్, బండారిరాజు, ,శ్యామలభాస్కర్, ఎడ్లశ్రావణ్ కలకుంట్లకొమురయ్య, గట్టుసుదర్శన్, గోళికిరణ్, కటకంనగేష్ ,కటకంగణేష్ , ఎలాగందులశ్రీనివాస్, బొడ్డుశివ, గొట్టిపములశ్రీనివాస్, కటకంశివ, గణపురంనర్సింహులు, బిర్రువెంకటేశం సంఘీభావం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గాడి పల్లి శ్రవణ్, ఎంపీటీసీ బురిగి రేణుక పెంటయ్య గౌడ్, ఉపసర్పంచ్ పల్లె ప్రవీణ్, మాజీ సర్పంచ్ నరేందర్, సిద్ధిరాములు తదితరులు పాల్గొన్నారు.

వరి ధాన్యం కొనుగోలు ఏర్పాటు

నవతెలంగాణ-మోటకొండూరు

మోటకొండూరు మండలం ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో ధాన్యం కొనుగోలు సెంటర్ ఆత్మకూర్‌పీఏసీఎస్ చైర్మెన్ జిల్లాల శేఖర్ రెడ్డి ,ముత్తిరెడ్డిగూడెం, గ్రామ సర్పంచ్ ఆడెపు విజయ స్వామి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మెన్ గంధమల్ల జాంగిర్ ,వార్డ్ సభ్యుడు బచ్చ జయమ్మ రాములు ,కాంగ్రెస్‌నాయకులు చాడా శశిధర్ రెడ్డి కోఆప్షన్ నెంబర్ రైతులు పైళ్ళ విట్టల్ రెడ్డి కాటిక స్వామి పచ్చ రాములు గ్రామ రైతులు పాల్గొన్నారు.

నేటి నుండి మూడు రోజులపాటు భగీరథ నీరు నిలిపివేత

నవతెలంగాణ- రామన్నపేట

ఈనెల 25 ఉదయం 6 గంటల నుండి 27 సాయంత్రం 6 గంటల వరకు మూడు రోజులపాటు మిషన్ భగీరథ నీటి సరఫరా నిలిపివేయబడుతుందని మిషన్ భగీరథ(గ్రిడ్) అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పానగల్ 59 ఎం ఎల్ డి వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ నుంచి చిట్యాల మండలం వరకు ఉన్న ప్రధాన పైపులైన్ మరమ్మతులు జరుగుతున్నందున యాదద్రి జిల్లాలోని రామన్నపేట, నల్గొండ జిల్లాలోని నార్కట్ పల్లి, చిట్యాల మండలాలకు నీటి సరఫరా నిలిచిపోనుందన్నారు. అన్ని గ్రామాలకు సర్పంచులు ప్రత్యామ్నాయ బోర్ వాటర్ ఏర్పాట్లు చేసుకుని సహకరించాల్సిందిగా కోరుతున్నామన్నారు.ప్రజలు కూడా సహకరించాలని కోరారు.

చిట్యాలటౌన్: చిట్యాల, నార్కట్‌పల్లి రామన్నపేట మండలాలకు ఈ నెల 25 నుండి 27వ తేదీ వరకు మిషన్ భగీరథ నీటి సరఫరా నిలిపివేయడం జరుగుతుందని అసిస్టెంట్ ఏఈ డీ.రమేష్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పానగల్ 59 ఎంఎల్డి వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ నుండి చిట్యాల వరకు ఉన్న ప్రధాన పైపులైన్ మరమ్మతులు చేపడుతున్నందున నీటి సరఫరాకు అంతరాయం కలుగుతుందని తెలిపారు. ప్రజలకు ఇబ్బంది కలుగకుండా సర్పంచులు బోర్ల ద్వారా నీటి సరఫరా చేసుకోవాలని సూచించారు.

తెచ్చిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడే కొనుగోలు చేయాలి

-కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన ఆర్డీఓ

నవతెలంగాణ-మునుగోడు

రైతులు తెచ్చిన ధాన్యాన్ని ఇబ్బంది పెట్టకుండా ఎప్పటికప్పుడు ధాన్యం కొనుగోలు చేయాలని.సంబంధిత అధికారులకు నల్లగొండ ఆర్డిఓ జయచంద్ర రెడ్డి సూచించారు. సోమవారం మండలంలోని గుడాపూర్ గ్రామంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఐకేపీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రాల వద్ద ఉన్న రైతులను అక్కడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోడైన వడ్ల లారీలను మిల్లర్లు కొరివి పెట్టకుండాదిగుమతి చేసుకోవాలని మిల్లర్ల యజమానులకు ఆదేశాలు జారీ చేశారు. వడ్లను తూకం వేసే హమాలీలను పెంచాలని పిఎసిఎస్ అధికారులకు సూచించారు. ఆయన వెంట తాసిల్దార్ కృష్ణారెడ్డి, కొనుగోలు కేంద్రాల ఇన్చార్జులు తదితరులు ఉన్నారు.

పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేయాలి

- సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం

నవతెలంగాణ-మర్రిగూడ





కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కాలయాపన చేయకుండా కృష్ణా నదిపై చేపట్టిన ఎస్ఎల్ బీసీ, డిండి లిఫ్ట్ లో భాగంగా చర్లగూడెం ప్రాజెక్టు పనులను పూర్తి చేసి మునుగోడు నియోజకవర్గ ప్రజలకు సాగునీరు అందించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంట సత్యం అన్నారు. మునుగోడు నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికై చేపట్టిన సిపిఐ పాదయాత్ర సోమవారం మర్రిగూడ మండలంలోని గౌరెల్లి, వెలగపల్లి, అజ్జలాపురం, తమ్మడపల్లి, గ్రామాలకు చేరుకున్న సందర్భంగా ఆయన మాట్లాడారు. కేవలం మిషన్ భగీరథ ద్వారా వచ్చిన కృష్ణా నీటిని తాగితే ఫ్లోరోసిస్ సమస్య పూర్తిగా పోయినట్టు కాదని,నల్లగొండ జిల్లా అంటేనే ఫ్లోరోసిస్‌కు పెట్టింది పేరు అని, ఇక్కడ పండించే ప్రతి పంటలో ఫ్లోరిన్ ఉంటుందని సాగునీటి ద్వారా కృష్ణ నీటి అందిస్తేనే పూర్తిగా ఫ్లోరోసిస్ సమస్య ఈ ప్రాంతం నుండి తొలగిపోతుందని అన్నారు. అందుకే సిపిఐ పార్టీ పెండింగ్ ప్రాజెక్టుల పూర్తి, సాగునీటికై పాదయాత్ర చేపట్టిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంజనా చారి, బచ్చన గొని బాలయ్య శ్రీనివాస్, ఈదుల బిక్షం రెడ్డి, బొలుగగూరి నరసింహ, బోలుఢగూరి గిరిజ, తిరుపారి, జగన్, అంజయ్య, రామచంద్రం, ఎరుకల నిరంజన్ గౌడ్, దుబ్బాక భాస్కర్, వెంకటేశ్వర్లు, బుర్ర శేఖర్, బూడిద సురేష్, బోడ అంజయ్య, గిరి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న బీజేపీ

సీపీఐ పాదయాత్రను జయప్రదం చేయండి

జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకటరెడ్డి

చండూర్ : గత తొమ్మిది సంవత్సరాల నుండి కేంద్రంలో అధికారంలో ఉన్న మతతత్వ బీజేపీ ప్రభుత్వం నియంతృత్వ, ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని సీపీఐ జాతీయ సమితి సభ్యులు, మునుగోడు మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్‌రెడ్డి అన్నారు. సోమవారం చండూరు మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయం మాధగోని నరసింహ భవన్‌లో నిర్వహించిన మండల కార్యవర్గ సభ్యుల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రైతువ్యతిరేక, ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని, కులాల మతాల మధ్య రాజకీయ పబ్బం గడుపుతూ రాజకీయ కుట్రలు చేస్తుందన్నారు. నల్లగొండ జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను తక్షణమే పూర్తి చేసి త్రాగు సాగునూరు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తెలంగాణలోని బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈనెల 29, 30 తేదీలలో చండూరు మండలంలో జరిగే సిపిఐ పాదయాత్రను విజయవంతం చేయాలని శ్రేణులకు పిలుపునిచ్చారు. మే 4న చండూర్ మండల కేంద్రంలో కామ్రేడ్ మందడి నరసింహారెడ్డి స్థూపం, విగ్రహావిష్కరణతో పాటు చండూరు హై స్కూల్ గ్రౌండ్లో సాయంత్రం ఐదు గంటలకు బహిరంగ సభ ఉంటుందని తెలిపారు. సిపిఐ మండల కార్యదర్శి నలపరాజు సతీష్ కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో కార్యవర్గ సభ్యులు బొడ్డు వెంకటేశ్వర్లు, తిప్పర్తి రాములు, బరిగల వెంకటేష్, దోటి వెంకన్న, గంట రమేష్, బండమీది వెంకన్న, సిహెచ్ ఉషయ్య, జెల్లా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

అన్నదాతల కష్టం దళారుల పాలు

- కన్నెర్ర జేసిన రైతన్న నిలిచిన రాకపోకలు
- తాలు, తేమ పేరుతో మిల్లర్లు కొర్రీలు రైతన్న బేజారు

నవతెలంగాణ-పెద్దఅడిశర్లపల్లి



అన్నదాతల కష్టం దళారుల పాలవతుంతని రైతులు వాపోతున్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంటను తాము స్వేచ్ఛగా విక్రయించుకోలేని దౌర్భాగ్యమైన పరిస్థితి నెలకొన్నదని ఆగ్రహం వ్యక్తం చేస్తూ సోమవారం మండలంలోని రైతులు అంగడిపేట ఎక్స్ రోడ్డు వద్ద కోదాడ- జడ్చర్ల జాతీయ రహదారిపై బైటాయించి ధర్నా నిర్వహించారు. ప్రభుత్వం రైతులకు మద్దతు ధర అందించే లక్ష్యంతో పీఏసీఎస్,ఐకేపీల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాలలో దగాకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. రైస్ మిల్లు యాజమానులు తాలు,తేమ పేరుతో కొర్రీలు పెడుతూ క్వింటాకు 4-5 కేజీల వరకు తరుగు ఇస్తేనే దాన్యం దిగుమతి చేసుకుంటామని లారీలను నిలిపివేయడంతో కేంద్రాలలో ధాన్యం కొనుగోళ్ళు నిలిచిపోయాయి.వరి ధాన్యం కేంద్రాలు ప్రారంభమై 15 రోజులు అవుతున్నప్పటికీ 30 లారీలే అన్లోడ్ అయ్యాయని,ఆకాల వర్షాలకు గుండెల్లో రైళ్ళు పరుగేడుతన్నాయని అవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం అప్పగించే వరకు మాత్రమే రైతుకు బాధ్యత ఉంటుందని,కానీ అధికారులు,మిల్లర్లు కుమ్మక్కై ధాన్యం అన్లోడ్ అయ్యే వరకు రైతునే బాధ్యుడిని చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశానికి అన్నం పెట్టే రైతు విత్తనాల,ఎరువుల కొనుగోలు నుంచి పంట పండించి అమ్ముకునేంతవరకు దగాకు గురవుతున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు స్పందించి వెంటనే తాలు, తేమ అని కొర్రీలు పెట్టకుండా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ధర్నాతో జాతీయ రహదారిపై ఇరువైపులా కిలోమీటర్ల వేరా వాహనాలు నిలిచిపోవడంతో ప్రయాణికులు వేసవి తాపానికి ఇక్కట్లు పడ్డారు. విషయం తెలుసుకున్న స్థానిక తహసిల్దార్ సిహెచ్.లాల్ బహుదూర్ శాస్త్రి అక్కడికి చేరుకొని సమస్యలను అడిగి తెలుసుకుని ఉన్నతాధికారులకు వివరించి కొనుగోలు ప్రారంభించేలా చూస్తామని హామీ ఇవ్వడంతో రైతులు ధర్నా విరమించారు.

వెంకటాచారికి నివాళ్లు

నవతెలంగాణ-మర్రిగూడ

మర్రిగూడ మండలం తిరుగండపల్లి గ్రామానికి చెందిన నా రోజు వెంకటాచారి ప్రథమ వర్ధంతి సందర్భంగా సోమవారం తిరుగండ్లపల్లి గ్రామంలో సీపీఐ(ఎం) మండల పార్టీ ఆధ్వర్యంలో వెంకటాచారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య, మండల కమిటీ సభ్యులు కొట్టం యాదయ్య, చెల్లం ముత్యాలు, మైల సత్తయ్య పాల్గొన్నారు.

గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రం 2,3 కేంద్రాలలో గ్రాడ్యుమేషన్ డే నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమానికి పిల్లలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. ప్రీమ్యాన' మెటీరియల్ తో పిల్లలకు ఆట, పాటల ద్వారా మెము ప్రీమన్ ఈ సంవత్సరం ఎల్కేజీ యూకేజీ పిల్లలకు సంసిద్ధత పుస్తకాల ద్వారా అభివృద్ధి కార్డుల గురించి వారి తల్లిదండ్రులకు వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు అండాలు పద్మ, సునిత, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగిస్తే కఠిన చర్యలు

ట్రాన్స్‌కో డివిజనల్ ఇంజనీర్ అయితగోని వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-మిర్యాలగూడ

విద్యుత్ సరఫరాలో ఎవరైనా ఆంతరాయం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని విద్యుత్‌శాఖ డివిజన్ ఇంజనీర్ అయితగోని వెంకటేశ్వర్లు హెచ్చరించారు. సోమవారం స్థానికంగా ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. విద్యుత్ సంస్థలో వివిధ సబ్ స్టేషన్ ఆపరేటర్లుగా, విద్యుత్ విభాగంలో పనిచేస్తున్న హెచ్-82 ఆర్టిజన్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఈ నెల 25వ తారీకు నుండి సమ్మెలో వెళ్తామని టీఎస్ ఎస్పీడీసీఎల్ మేనేజ్మెంట్‌కి నోటీసు ఇవ్వడం జరిగిందని తెలిపారు. డివిజన్లలో ఉన్న మండలాలు అడవిదేవులపల్లి, దామరచర్ల, వేములపల్లి, మాడుగులపల్లి, మిర్యాలగూడరూరల్, మిర్యాలగూడ టౌన్ వన్, మిర్యాలగూడ టౌన్ టూ, త్రిపురారం, నిడమనూర్, హాలియా, పెద్దవూర, నాగార్జునసాగర్ సంబంధించిన విద్యుత్ వినియోగదారులు అందరూ పై విషయాన్ని గమనించి విద్యుత్ సరఫరాలో ఏ విధమైన అంతరాయాలు ఉన్నా, ఎవరైనా వ్యక్తులు విద్యుత్ సబ్‌స్టేషన్ దగ్గర, ట్రాన్స్‌ఫార్మర్ల దగ్గర ఏ విధమైన సమస్యలు సృష్టించినా వెంటనే సమాచారం ఇవ్వాలని పేర్కొన్నారు.

ఈనెల 25వ తారీకు నుంచి ఆర్టిజన్ కార్మికులపై ఎస్మా చట్టం అమల్లోకి వస్తుందని పైఅధికారులు తెలిపినట్టు పేర్కొన్నారు. సమ్మెకు వెళ్లేటటువంటి హెచ్-82 ఆర్టిజన్స్ సబ్ స్టేషన్ ఆపరేటర్లు వారి ప్లేస్ లలో స్పెషల్‌గా డిపార్ట్మెంట్ వారిని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని, ఈ విషయం దృష్టిలో ఉంచుకొని వినియోధాలు సహకరించాలని కోరారు.

గురుకుల పాఠశాలలో సీట్ల భర్తీకి ఎంపిక

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ మైనారిటీ గురుకుల బాలికల పాఠశాలలో 5 వ తరగతలో అడ్మిషన్‌ల భర్తీకై నాన్ మైనారిటీ సీట్ల భర్తీకై సోమవారం ఎంపిక చేశారు. గురుకుల పాఠశాలలో తల్లిదండ్రుల సమక్షంలో జెడ్పీ కో ఆప్షన్ మెంబర్ మోహిసిన్ అలీ, బీఆర్ఎస్ మైనారిటీ రాష్ట్ర సీనియర్ నాయకులు ముహమ్మద్ ఫహిమొద్దిన్, ప్రిన్సిపాల్ అరుణ కుమారిలు లక్కీ డిప్ డ్రా నిర్వహించినారు. 20 సీట్లకుగాను 315 దరఖాస్తులు వచ్చినట్టు తెలిపారు. ఎంపిక పారదర్శకంగా నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కో ఆర్డినేటర్ విజయలక్ష్మి, స్కూల్ స్టాఫ్ అయేషా, రమణ, నూర్జహాన్, షబానా, సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ కాంట్రాక్ట్ ఉద్యోగుల సమ్మె సైరన్

నవతెలంగాణ-పెద్దవూర

నేటినుంచి విద్యుత్ కాంట్రాక్టు ఉద్యోగులు సమ్మెకు దిగుతున్నట్లు పెద్దవూర సబ్ స్టేషన్‌లో సోమవారం టీఎస్ ఎస్ పీడీసీఎల్ మేనేజ్ మెంట్ ట్రాన్స్ కో ఏఈ దాసుకు సమ్మె నోటీసు అందజేశారు. ఈసందర్భంగా కాంట్రాక్టు ఉద్యోగులు మాట్లాడుతూ విద్యుత్ యాజమాన్యాలపై విశ్వాసంతో సమస్యల పరిష్కారం కోసం ఇప్పటివరకు ఓర్పుతో వ్యవహరించామని తెలిపారు. వివిధ రూపాలలో నిరసన కార్యక్రమాలు చేపట్టినా మేనేజ్‌మెంట్ నుంచి సరైన స్పందన లేకపోవడంతో అనివార్యంగా ఈ సోమవారం సమ్మెకు వెళ్లాలని నిర్ణయించి నోటీసు అందజేశామని తెలిపారు. సమ్మెను ఉద్యోగులందరూ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. నిత్యం ప్రాణాలను ఫణంగా పెట్టి విధులు నిర్వర్తించే విద్యుత్ ఉద్యోగులు న్యాయపరమైన సమస్యల పరిష్కారం కోసం జరిపే సమ్మెకు ప్రజలు కూడా సహకరించాలని వారు కోరారు.

సీఎం కేసీఆర్‌కు పోస్టుకార్డులు

నవతెలంగాణ-చిట్యాలటౌన్

ఈనెల 11 న పెంచిన ప్రొబేషన్ పీరియడ్ పూర్తయిన సందర్భంగా తమ సర్వీస్ రెగ్యులర్ చేయాలని సీఎం కేసీఆర్‌కు జూనియర్ పంచాయితీ సెక్రటరీలు పోస్ట్ కార్డ్‌లను సోమవారం చిట్యాల మండలం నుంచి పంపారు. అనంతరం చిట్యాల మండల పరిషత్ కార్యాలయంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడారు. మూడు సంవత్సరాల ప్రొబేషన్ కాలం పూర్తి చేసుకున్న సందర్భంలో అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి ట్రైనింగ్ కాలాన్ని ఒక సంవత్సరం పాటు పెంచుతూ జీవో 26 ద్వారా నాలుగు సంవత్సరాలకు పెంచారు. ట్రైనింగ్ కాలపరిమితి పూర్తయిన సందర్భంగా జాబ్ రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ఈనెల 28 నుండి మూకుమ్మడి సమ్మెకు వెళుతున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో అన్ని గ్రామాల జూనియర్ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

నవతెలంగాణ-మునుగోడు



మండలంలోని పులిపలుపుల గ్రామానికి చెందిన నక్క సైదులు ఇటీవల అనారోగ్యానికి గురై ప్రయివేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. రూ. 48 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును సోమవారం బీఆర్ఎస్ మండల యువజన నాయకులు పగిళ్ల రాము ఆధ్వర్యంలో బాధితునికి అందజేశారు. ఈ సందర్భంగా రాము మాట్లాడారు. పేద ప్రజలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఒక వరం అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబెర్ జనగాం శైలజ నర్సింహ్మా, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు ఖమ్మంపాటి సైదులు, రైతు సమితి అధ్యక్షులు వరంగాంటి శంకర్, బీఆర్ఎస్ నాయకులు జనగాం లింగస్వామి, మునుగోడు శ్రీను, వరంగంటి కేపాల్, కంబంపాటి రమేష్, సైదులు, బిక్షం, కరుణాకర్, భాను ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రయివేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

నవతెలంగాణ-నకిరేకల్

మన ఊరు మన బడి పథకంతో ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించి పాఠశాలలను బలోపేతం చేస్తుందని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పేర్కొన్నారు. సోమవారం నకిరేకల్ మండలం నోముల గ్రామంలోని ప్రాథమిక పాఠశాల, పట్టణంలోని ప్రాథమిక బాలికల పాఠశాల లో మన ఊరు-మన బడి కార్యక్రమంలో భాగంగా రూ.50 లక్షలతో మౌలిక వసతుల బలోపేత పనులను ఆయన ప్రారంభించి మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ విద్యా రంగ రక్షణకు శ్రీకారం చుట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మాద ధనలక్ష్మి నగేష్‌గౌడ్, పిఏసిఎస్ చైర్మన్ పల్‌రెడ్డి మహేందర్‌రెడ్డి, మండల విద్యాధికారి నాగయ్య, మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు, అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

26 న జాబ్ మేళా

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

జిల్లాలోని నిరుద్యోగ యువతకు ప్రయివేట్ రంగంలో ఉద్యోగాలు కల్పించుటకై ఈనెల 26న ఉదయం 10 గంటలకు ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో జాబ్ మేళాలో నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి ఎన్. పద్మ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పదవ తరగతి నుండి డిగ్రీ వరకు చదివి, 18 నుండి 35 సంవత్సరాలలోపు వయస్సు గల నిరుద్యోగులు బయోడేటాతో పాటు ఒరిజినల్ సర్టిఫికెట్లతో సూచించిన తేదీన ఇంటర్వ్యూలకు హాజరు కావాలని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 9030206741 సంప్రదించాలన్నారు.

సెలవులొచ్చేశాయ్..!

నవతెలంగాణ-నకిరేకల్

జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్ పాఠశాలలకు నేటి నుంచి వేసవి సెలవులను ప్రభుత్వం ప్రకటించింది.ఒకటి నుండి తొమ్మిది తరగతులకు ఎప్రిల్ 12 నుంచి 20వ తేదీ వరకు ఎస్ఏ-2 పరీక్షలు నిర్వహించారు.ప్రాథమికోన్నత పాఠశాల పాలెం లో చివరి రోజు సోమవారం తల్లిదండ్రులతో ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించి ఈ విద్యా సంవత్సరం విద్యార్థుల ప్రగతి గురించి చర్చించారు.అనంతరం విద్యార్థులకు ఆన్లైన్ ప్రగతి పత్రాలు ఉపాధ్యాయులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వంటల వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు టి.నర్సింహమూర్తి, సిహెచ్.నర్సయ్య, సుష్మ, యాదమ్మ ఎస్ యం సి చైర్మన్ సైదులు పాల్గొన్నారు.కరోనా మహమ్మారి అనంతరం ఈసారి పూర్తిగా విద్యాసంవత్సరం పూర్తి చేసుకుంది.పుస్తకాలతో కుస్తిపట్టిన విద్యార్థులు వేసవి సెలవులు రావడంతో ఆనందంగా ఇంటిబాట పట్టారు.

ఏప్రిల్ 25 నుంచి జూన్ 11 వరకు

ఈ ఏడాది స్కూల్స్‌కు ఏప్రిల్ 25 నుంచి జూన్ 11 వరకు వేసవి సెలవులు ఉండనున్నాయి. అనంతరం జూన్ 12న పాఠశాలలు తిరిగి ప్రారంభం అవుతాయి.జూన్ 2న ఆవిర్భావ దినోత్సవం, జూన్ నెలలోనే బడిబాట కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

మూసీ ప్రాజెక్టును సందర్శించిన ఎక్స్పర్ట్ కమిటీ



నవతెలంగాణ-కేతేపల్లి

ఉమ్మడి నల్గొండ జిల్లాలో రెండో పెద్ద ప్రాజెక్టైన మూసీ ప్రోజెక్ట్ యెడమ గ్రావిటీ డ్యాం నుండి గత కొన్ని సంవత్సరాలుగా వస్తున్న లీకేజీ ని అరికట్టడానికి ప్రాజెక్ట్ ఎక్స్పర్ట్స్ కమిటీ మెంబెర్స్ సోమవారం మూసీ ప్రాజెక్ట్ ను పరిశీలించి తగిన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో లో సెంట్రల్ వాటర్ కమిషన్ ఎక్స్పర్ట్ కమిటీ మెంబర్ శ్రీ అశోక్ కుమార్ గంజు , ఇంజనీర్ ఇన్ చీఫ్ రామరాజు, చీఫ్ ఇంజనీర్ రమేష్ బాబు, సూర్యాపేట ఎస్ ఈ నాగేశ్వర రావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ భద్రు నాయక్, డి ఈఈ చంద్రశేఖర్, ఏఈ ఉదయ్, లతీఫ్, స్వప్న, మమత లు ఉన్నారు.

లక్ష్మారెడ్డి మరణం సీపీఐ(ఎం)కు తీరని లోటు

నవతెలంగాణ-చిట్యాల



వేలిమినేడు గ్రామంలో సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు గడ్డం లక్ష్మారెడ్డి(65)అనారోగ్యంతో మరణించారు. సోమవారం ఆ పార్టీ రాష్ట్ర నాయకులు బొంతల చంద్రారెడ్డి, మండల కార్యదర్శి ఆరూరు శ్రీను కలిసి మృత దేహానికి పూలమాలలు వేసి పార్టీ జెండా కప్పి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చంద్రారెడ్డి మాట్లాడుతూ లక్ష్మారెడ్డి చిన్నతనం నుంచి ఎర్రజెండ చేత పార్టీ ప్రజా సమస్యలపై అనేక పోరాటాలు చేసిన వ్యక్తి అని కొనియాడారు. కమ్యూనిస్టుగా బ్రతికి చివర వరకు కమ్యూనిస్టుగానే కన్నుమూసిన లక్ష్మారెడ్డి ఆశయ సాధనకై ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు నీలికంటి నరసింహ, ఆరూరి శంబయ, వెలిమినేడు శాఖ కార్యదర్శి పంది నరేష్, మామిడి రాములు, సురుకంటి బుచ్చిరెడ్డి, రాంరెడ్డి, గడ్డం సత్తిరెడ్డి, డీ.లింగస్వామి, మంకాల ముత్యాలు, ఎల్లంల యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి

నవతెలంగాణ-చిట్యాల

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కేసీఆర్ ప్రభుత్వం కృషి చేస్తుందని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య స్పష్టం చేశారు. చిట్యాల మండలం ఆరెగూడెం గ్రామంలో సోమవారం మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రయివేటు పాఠశాలలకు దీటుగా మౌలిక వసతులు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లాలమ్మ స్వామి, ఎంపీపీ కొలను సునీత వెంకటేశంగౌడ్, జెడ్పీటీసీ సుంకరి ధనమ్మ, ఎంపీడీవో లాజర్, ఎంఈఓ నరసింహ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు బిఆర్ ఎస్ నాయకులు పాల్గొన్నారు.

కార్యకర్తకు ఎమ్మెల్యే కంచర్ల పరామర్శ

నవతెలంగాణ-నల్లగొండ

నల్లగొండ మండల పరిధిలోని దండంపల్లి గ్రామానికి చెందిన మల్లెబోయిన అంజయ్య పక్షవాతంతో పట్టణ పరిధిలోని ఐకాన్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. ఆయనను ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి సోమవారం పరామర్శించారు. మెరుగైన వైద్య సేవలు అందించాలని డాక్టర్లను కోరారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. వారి వెంట మున్సిపల్ చైర్మెన్ మందడి సైదిరెడ్డి, సింగిల్ విండో చైర్మెన్ సహదేవరెడ్డి, జొన్నగడ్డల శేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పోకల నరసమ్మకు నివాళ్లు

నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల పట్టణ కేంద్రంలో పోకల నర్సమ్మ ఆనారోగ్యంతో మరణించారు. సోమవారం ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, నరసమ్మ మృతదేహానికి పులా మాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కౌన్సిలర్ బెల్లి సత్తయ్య, కౌన్సిలర్ జిట్ట పద్మ బొందయ్య, పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షులు పొన్నం లక్ష్మయ్య, చిత్రగంటి ప్రవీణ్ కుమార్ తదితరులు నివాళులర్పించారు.

కొనసాగుతున్న వీఓఏల సమ్మె

నవతెలంగాణ-నకిరేకల్

తమ సమస్యల పరిష్కారం కోసం వీఈవోలు చేపట్టిన సమ్మె సోమవారం నాటికి ఎనిమిదో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా వి ఏ వోల సంఘం గౌరవ అధ్యక్షుడు గొర్ల యాదగిరి మాట్లాడుతూ తమ సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు సమ్మె కొనసాగుతుందని పేర్కొన్నారు. తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతనం నెలకు రూ 26,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమ్మెకు సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు వంటిపాక వెంకటేశ్వర్లు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఎఓ లు పాల్గొన్నారు.

చండూర్ : ఐకేపీ, వీఓఏల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ ఆధ్వర్యంలో చేపడుతున్న సమ్మె సోమవారం 8వ రోజుకు చేరుకుంది. ఈ సమ్మెకు కేవీపీస్ చండూరు మండల కమిటీ తరపున సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా సహాయ కార్యదర్శి బొట్టు శివకుమార్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో, పూలే అంబేద్కర్ జయంతి నియోజకవర్గ చైర్మన్ యాదయ్య, ఆ సంఘం అధ్యక్షులు పి యాదగిరి, మానుక అహల్య, పెండ్యాల లలిత, మిట్టపల్లి అరుణ, లెంకల రాణి, బోయపల్లి అమృత, దొంత గోని శశికళ,నేర్లకంటి మోక్షారాణి,జక్కలి యాదమ్మ,, ఇడెం పుష్ప కుమారి,మాదగొని అరుణ,పాల్వాయి లక్ష్మి,సుగుణ,జట్టి పద్మ, తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడ : ప్రభుత్వం తక్షణమే స్పందించి వీఓఎల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య అన్నారు. ఐకేపీ, వీఓఏలు చేపట్టిన నిరవధిక సమ్మె సోమవారం 8వ రోజుకు చేరుకున్న సందర్భంగా సమ్మెలో పాల్గొని వీఓఏలతో కలిసి ఒంటి కాలుపై నిల్చొని నిరసన తెలుపుతూ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వీఓఏల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు చంద్రకళ, గంట మంజుల, పద్మ, జ్యోతి, మానస, సుమలత, సునంద, విజయ, కవిత, కరుణ, యాదమ్మ, కల్పన, రమాదేవి, శోభ, సిరియాల, గోపాల్, భీమ్ జీ, పురుషోత్తం, శాంతి, భారతమ్మ, వనజ, తదితరులు పాల్గొన్నారు.

బీసీ అభివృద్ధిశాఖ ఇన్‌చార్జి అధికారిగా బాలకృష్ణ

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

బీసీ అభివృద్ధి శాఖ అధికారిని పుష్పలత హైదరాబాద్లోని బీసీ సంక్షేమ శాఖ కమిషనరేట్‌కు బదిలీ కావడంతో మైనార్టీ వెల్ఫేర్ అధికారి గోశిక బాలకృష్ణకు బీసీ అభివృద్ధి శాఖ ఇన్‌చార్జి అధికారిగా బాధ్యతలు అప్పగించారు. సోమవారం కమిషనరేట్‌కు బదిలీ అయిన అధికారిని పుష్పలత నుండి మైనార్టీ వెల్ఫేర్ అధికారి బాలకృష్ణ బాధ్యతలను స్వీకరించారు.

రాజ్యాంగ ప్రతుల పంపిణీ

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ మండలంలోని ఊట్లపల్లి గ్రామంలో ప్రజాస్వామ్య పరిరక్షణ సేవా సమితి ఆధ్వర్యంలో సోమవారం రాజ్యాంగ ప్రతుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా గ్రామ సెంటర్‌లోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఊట్లపల్లి గ్రామ సర్పంచ్ తక్కెల్లపల్లి శ్రీనివాస్ అధ్యక్షత వహించగా ప్రముఖ వైద్యులు డాక్టర్ జే.రాజు పాల్గొని మాట్లాడారు. నేటి విద్యార్థులు రాజ్యాంగాన్ని అవగాహన చేసుకుని, చక్కటి విద్యను అభ్యసించినప్పుడే ఉన్నత స్థానాలకు చేరుకోగలుగుతారన్నారు. ఈ కార్యక్రమంలో రాజ్యాంగ పరిరక్షణ సేవా సమితి అధ్యక్షుడు పాశం నరేష్‌రెడ్డి, హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు తిరుపతినాయక్, సేవా సమితి ఉపాధ్యక్షులు చింతగిరి చైతన్య, ఎమ్మార్పీఎస్ నాయకులు పుట్టల సందీప్, విద్యావంతులు బొప్పిడి శ్రీనివాసరెడ్డి, రైతు విభాగం కార్యదర్శి పిన్నం యాదగిరి, గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొంగరాల కిరణ్, మద్దిలేటి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూలో పనిచేసిన అధికారికే తప్పని తిప్పలు

నవతెలంగాణ-చింతపల్లి



చింతపల్లి మండలంలోని మల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఉల్పాల జంగారెడ్డికి మల్లారెడ్డిపల్లి గ్రామ రెవెన్యూ పరిధిలో 227 సర్వే నెంబర్లు ఏ 3.15 గుంటలు గత 70 సంవత్సరాల నుండి కస్తూ, కబ్జాలో ఉండి పట్ట కలిగి ఉన్నాడని, జంగారెడ్డి వారసుడైన శ్రీనివాస్ రెడ్డి ఆదివారం విలేకరుల సమావేశంలో తెలిపారు. తన తండ్రి మరణాంతం వారసత్వంగా రెవెన్యూ డిపార్ట్మెంట్లో వీఆర్వోగా వారసుడైన ఉల్పాల శ్రీనివాస్ రెడ్డి గత 30 సంవత్సరాల నుండి పనిచేస్తున్నప్పటికీ పాత పాస్ బుక్ ల ద్వారా పట్టా కలిగి కాస్త కబ్జా కలిగి సేద్యం చేసుకుంటున్నారని వారు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రెవెన్యూలో ఒక మార్పు తీసుకురావాలని ధరణి వెబ్సైట్ను తీసుకువచ్చినప్పటికీ ఈ దాన్ని వెబ్సైట్ ద్వారా ఎంతో మంది రైతులకు తీవ్ర అన్యాయం జరిగిందని సన్న చిన్న కార్ రైతు మాత్రం ఉన్న కొద్దిగా భూమి మాత్రం ధరణి ఆప్షన్ లో తన భూమి మిస్సైతే అతని బాధ వర్ణనానికితమని తెలిపారు. రెవెన్యూ డిపార్ట్మెంట్లో వీఆర్వోగా పనిచేసినప్పటికీ ధరణిలో తన భూమి నమోదు కాలేదని, పలుమార్లు తాసిల్దార్ ఆర్డీవో కలెక్టర్ కార్యాలయాలకు వెళ్లి అర్జీ సమర్పించినప్పటికీ ఎంత మాత్రం ఫలితం లేకపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. పై అధికారులు స్పందించి అట్టి మిస్సయిన భూమిని ధరణిలో వెబ్సైట్లో ఎక్కించాలని పై అధికారులను కోరారు.

స్వర్ణ కంచి వస్త్రాలయంపై దాడులు

నవతెలంగాణ-నల్లగొండ

నల్లగొండ పట్టణంలోని నాగార్జున డిగ్రీ కళాశాల ఎదురుగా ఏర్పాటుచేసిన స్వర్ణకంచి మెగా షో రూమ్ లో సోమవారం చేనేత, జౌళి శాఖ రాష్ట్ర ఎన్ ఫోర్స్ మెంట్ శాఖ ఆధ్వర్యంలో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. తనిఖీలు షో రూమ్ నందు పోచంపల్లి, ఇక్కత్, గద్వాల వస్త్రాలను నకిలీ ప్రింట్ చేసి చేనేత వస్త్రాలుగా చిత్రీకరిస్తూ అమ్ముతున్న చీరలను సీజ్ చేశారు. సందర్భంగా చేనేత, జౌళి శాఖ రాష్ట్ర ఎన్ ఫోర్స్ మెంట్ శాఖ అధికారి ఎం వెంకటేశం మాట్లాడుతూ పోచంపల్లి, ఇక్కత్, ప్రింటెడ్ చీరలు, మ్యాన్ మేడ్ నూలుతో తయారుచేసిన గద్వాల్ చీరలు వర్జినల్ గద్వాల్ చీరలుగా చిత్రీకరిస్తూ స్వర్ణకంచిలో అమ్ముతున్నారని ఈ రెండు చీరలను సీజ్ చేసినట్లు పేర్కొన్నారు. సీజ్ చేసిన రెండు చీరలను చెన్నైలోని టెస్టింగ్ ల్యాబ్ కు పంపిస్తామని తెలిపారు. టెస్టు రిపోర్ట్ ఆధారంగా స్వర్ణ కంచి పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ తనిఖీలలో జిల్లా అధికారి రంజిత్, డి గోపాల్, ఏ డి ఓ గీతా రాణి, తదితరులు ఉన్నారు.

అధికారులను అడ్డుకున్న స్వర్ణకంచి సిబ్బంది..

నాసిరకం నాణ్యతలేని వస్త్రాలను అమ్ముతున్న స్వర్ణ కంచి మెగా షో రూమ్‌లో నమ్మదగిన సమాచారం మేరకు చేనేత , జౌళి రాష్ట్ర ఎన్ఫోర్స్మెంట్ అధికారి కి తనిఖీ సమయంలో స్వర్ణ కంచి సిబ్బంది అడుగడుగున ఆటంకం కలిగించి పొంతన లేని సమాధానాలు చెప్పారు. దీంతో అధికారి సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ చట్టం ప్రకారంగా ముందుకు సాగుతానని అన్నారు.